# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 08, జులై 2024 16 పేజీలు




2వ పేజీలో...

## రైతు ప్రభాకర్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తాం

బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటాం

అంతా నావాళ్ళే....

రాజకీయాలకు స్థానం లేదు

రైతు కుటుంబానికి న్యాయం చేస్తాం

శాశ్వత పరిష్కారం చేయమని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశాం

విలేకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



## ఎస్ఐ శ్రీనివాస్ మృతి

ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలకు ఆందోళనలు

అశ్వారావుపేట స్టేషన్‌లో నిశ్శబ్ద వాతావరణం

పోలీస్ క్రమశిక్షణా రాహిత్యానికి కారణమేమి

వత్తిడి తగ్గించేందుకు జిందాల్ సైన్సెస్ ఇచ్చిన సూచనల సంగతేంటి

కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు పనిచేయడంలేదా

రిక్రూట్‌మెంట్ దశలోనే మానసిక పరిస్థితి అంచనావేయాలా

2లో...



16వ పేజీలో...

## హవ్వా... ఇదేంటీ..!

భద్రాద్రి మళ్ళీ మూడు ముక్కలా ?

బిల్లుకు గవర్నర్ ఆమోదంపై ఉలిక్కిపాటు

భద్రాద్రిలో నిరసన సెగలు మొదలు

పుణ్యక్షేత్రం భవితవ్యం ఏమిటి ?

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం గ్రామపంచాయతీని మూడు ముక్కలుగా చేస్తూ వెలువడ్డ నిర్ణయంపై ఏజెన్సీ ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు లోనయ్యింది. భద్రాచలం గ్రామపంచాయతీని సీతారాం నగర్, శాంతినగర్, భద్రాచలం మూడు గ్రామపంచాయతీ లుగా చేస్తూ ప్రభుత్వం పంపిన బిల్లుకు నేటి గవర్నర్ శనివారం ఆమోదం ముద్ర వేయడం గమనార్హం.దీంతో భద్రాచలంలో మళ్ళీ నిరసన సెగలు మొదలయ్యాయి. పుణ్యక్షేత్ర భవితవ్యంపై ఆందోళన అలుముకుంది. ఒక పక్క ఆంధ్రలో కలిసిన భద్రాచలం ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని అడుగులు పడుతున్న నేపథ్యంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలు చేస్తూ వెలువడ్డ నిర్ణయం విస్మయాన్ని గురి చేసింది. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న వివరాలు..

## చట్టాన్ని రక్షించే అధికారులే లంచగొండిలుగా మారారు



2వ పేజీలో...

నిందితులకు కొమ్ముగాస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

ఎ3గా ఉండవల్సిన వారిని కారులో ఎక్కించుకు తిరుగుతున్నారు

పట్టించుకోని రెవెన్యూ, పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి

విలేకరుల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రైతు కుటుంబానికి రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందజేత


హర్ష సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్
ఆర్ కొత్తగూడెం, చర్ల మం॥
మా వద్ద ఎరువుల, పురుగుమందులు, విత్తనాలు లభించును
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
ప్రొ:కలగల రామకృష్ణ
సెల్ : 9490518468

ఆర్.కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్
మెయిన్ రోడ్, చర్ల
మా వద్ద ఎరువుల, పురుగుమందులు, విత్తనాలు లభించును
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
ప్రొ: దేవబక్తుని రామక్రిష్ణ, నవీన్
సెల్ : 8142999997,9052988999

ధనుష్య అగ్రో ఏజెన్సీ
మెయిన్ రోడ్, ఆర్ కొత్తగూడెం
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
ప్రొ: ఆకుల ఉమాదేవి
సెల్: 9676658981

శివ దుర్గా అగ్రోస్
పెస్టిసైడ్స్ & సీడ్స్ పెద్ద మిడిసిలేరు
మా వద్ద ఎరువుల, పురుగుమందులు, విత్తనాలు లభించును
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
ప్రొ: కొమ్ము సంధ్య
సెల్ : 7499974445

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్దిక
శుభాకాంక్షలు
బూర్గంపాడు
మండల అధికారులు

శ్రీరామ ఎంటర్ ప్రైజస్
మెయిన్ రోడ్, చర్ల
మా వద్ద ఎరువుల, పురుగుమందులు, విత్తనాలు లభించును
అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
ప్రొ: యడారి బ్రదర్స్
సెల్ : 9397322499, 9440161123

# రైతు ప్రభాకర్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తాం

**చింతకాని, జూలై 7, ప్రభాతవార్త**

రైతు ప్రభాకర్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తామనిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివార పేర్కొన్నారు. మండలంలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేపల సొసైటీ సభ్యులు తన భూమిలో ఉన్నటువంటి మట్టి మేరకను తొలగించాలని రైతు ప్రభాకర్ మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు వీడియో ద్వారా మిగతా వారి ద్వారా తెలిసిందని... రైతు తండ్రితో వారి సతీమణి, పిల్లలతో మాట్లాడం జరిగిందని, ఈ సంఘటన చాలా బాధాకరమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరావిమర్శించిన అనంతరం స్దానికంగా మీడియాతో మాట్లాడుతూ.... ఎంత పెద్ద సమస్య ఉన్నా... ఎక్కడో ఒకచోట పరిష్కార మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి... తప్ప ఎవ్వరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి... దానికి దారి తీసని పరిస్దితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే... నిష్పక్షపాతంగా విచారణ చేసి బాద్యులైన వారిపైన చట్టపరంగా పూర్తి స్దాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించానని పేర్కొన్నారు. ఇక్కడ అందరూ మా వాళ్ళే... అందరూ నా వాళ్ళే... జరిగిన పొరపాటుకు ఎవ్వరూ కారణమైన సరే... ఎవ్వరిని ఉపేక్షించేది లేదని... ఎవ్వరిని వదిలిపెట్టేది లేదన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్లుగా ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. వారు చదువుకున్నంత కాలం చదివిస్తానని, ఇందులో ఏలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు. వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇక్కడ అందరూ మా వాళ్ళే... ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు. స్దానం లేదు. ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన... ఏ పార్టీ వారైనా మనిషే... మనిషి ప్రాణం విలువైనదని పేర్కొన్నారు. ఈ సంఘటనలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని తెలిపారు. అనంతరం బోజట్ల ప్రభాకర్‌రావు పొలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా కలెక్టర్ మిజముల్‌ఖాన్, ఆర్డీవో జి గణేష్, తహాశీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో ఆర్ రామయ్య, ఎంపీవో మల్లెల రవీం ద్రప్రసాద్, ఆ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### అధైర్య పడొద్దు.... భట్టి

ప్రచాకర్‌రావు ఆత్మహత్య కేసులో ఎవ్వరు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని పూర్తి స్దాయిలో పోలీసు యంత్రాంగం విచారించి నిజమైన దోషుల్ని గుర్తించి అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా కల్పించారు. ఆదివారం మాజీ జడ్పీటీసీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూరపాటి కిషోర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు అన్యాయంగా కేసులు బనాయించి మా భర్తల్ని జైలుకు పంపడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి ముందు రోధించారు. దీంతో స్పందించిన భట్టి అందరూ ధైర్యగా ఉండాలని సూచించారు.

# ఎస్ఐ శ్రీనివాస్ మృతి

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఏదైతే జరక్కూడదని అంతా కోరుకున్నారో అంతా అయింది. ఆత్మహత్యకు పాల్పడ్డ అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆదివారం తెల్లవారుఝామున అశువులు బాశారు. స్థానిక ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ, సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్‌లు మృతుని ఇంటివద్ద నివాళులర్పించారు. పోలీస్ శాఖతో పాటు పౌరసమాజమంతా ఈ పర్యవసానాన్ని జీర్ణించుకోలేకపోతున్నది. బాధిత కుటుంబం ఆందోళనలు చేపట్టింది. ఈ దుస్థితికి కారకులైన వారిపై చర్చలు చేపట్టాలని, తక్షణం అరెస్ట్ చేయాలని రోడ్డెక్కారు. అనేక చోట్ల దళిత సంఘాలు ధర్నాలు నిర్వహించాయి. స్థానిక పోలీస్ స్టేషనైతే గడచిన వారం రోజులుగా అదసలు ఠాణాయేనా అన్న రీతిలో ఉన్నది. వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన ఒక రైతు భూవివాదంపై ఫిర్యాదుచేయడానికి వెళ్ళగా ప్రస్తుతానికి మేం దేనిమీదా దృష్టిసారించే పరిస్థితి లేదంటూ ఒకరిద్దరు అక్కడున్న సిబ్బంది నిర్వేదాన్ని వ్యక్తం చేశారట. అంటే దీన్నిబట్టి పరిస్థితి తీవ్రత ఎంతెలా జఠిలంగా ఉందో చెప్పక్కర్లేదు.

### క్రమశిక్షణ లోపించడానికి కారకులెవరు

పోలీస్ శాఖ అంటేనే క్రమశిక్షణకు ప్రతిరూపమని మనమంతా గొప్పగా చెప్పుకుంటాం. అది నిజమే కూడా. ఒకప్పుడు ఒక జర్నలిస్ట్ దృష్టికి ఏదైనా ముఖ్య సమాచారం వస్తే.,దాన్ని పోలీస్‌వైపు నుంచి ధృవీకరించుకోడానికి నానా తంటాలు పడాల్సివచ్చేది. బాగా స్నేహంగా ఉండే సిబ్బంది సయితం దాన్ని బయటికి చెప్పడానికి ఇష్టపడేవాళ్ళు కాదు. మాకు తెలియదని ఒక్కమాటలో తప్పించుకునేవాళ్ళు. ఏదైనా ప్రధాన నేరాలకు సంబంధించి నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నా ఎంత గోప్యంగా ఉండేదో. సిఐ-ఎస్ఐ స్థాయిల అధికారులు ఒకవేళ స్టేషన్‌లో లేనప్పుడు, ఎక్కడికి వెళ్ళారని అక్కడున్న కానిస్టేబుళ్లను అడిగితే.,తెలిసినా తమ పైని అధికారుల కదలికలను దాచేవారు. “బయటికి వెళ్ళారు” అనే కామన్ జవాబుని దశాబ్దాలకాలంగా వింటూ వస్తున్నాం. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే ఈ వ్యవస్థలో అంత డిసిప్లేన్ ఖచ్చితంగా పాటించేవారు. అలా అని వాళ్ళమధ్య విబేధాలు లేవని కాదు. సిఐకి.., ఎస్ఐ.., కానిస్టేబుళ్ళకు..,వంద రాజకీయాలుండేవి. ఒక సీనియర్ జర్నలిస్ట్‌గా అలాంటి సందర్భాలు ఎన్నో తెలుసు. ఏదున్నా ఎంతున్నా ఎక్కడా గుట్టువీధికెక్కేది కాదు. వాళ్ళమధ్య ఎంత సంఘర్షణ ఉన్నా చివరికి వాళ్ళంతా ఒకటైపోయేవారు. మరి ఇంత జాగ్రత్తగా ఉండాల్సిన అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎందుకిలా భ్రష్ఠుపట్టిపోయిందో అర్థం కావడంలేదు. పౌరులు కూడా ఈ పర్యవసానాలపై బాధ పడుతున్నారు. చాలా రోజులుగా కొందరు కానిస్టేబుళ్ళ గ్రూపు గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తూ, తనపైని అధికారులతో కలిసి తన విధులకు ఆటంకం కల్పిస్తూ మానసికంగా వేధించారనేది శ్రీనివాస్ మరణ వాంగ్మూలం. దీనిపై నిందితులుగా ముద్రపడ్డవారు కూడా వారివాదనలు వారు చెప్పుకునే వీలున్నప్పటికీ., మరణం జరిగింది కాబట్టి ప్రస్తుత స్థితి వారికాఅవకాశం ఇవ్వదు. కేసులు-ట్రయల్-ఇదంతా ఏళ్ళతరబడి సాగే న్యాయ ప్రక్రియ. ఇందులో ఇరుక్కున్న వారి వాదనకు అది మాత్రమే వేదిక అనేది తెలిసిన విషయమే. చివరికి ఏం జరుగుతుందనే కాలమే చెప్పాల్సి ఉన్నప్పటికీ.,శాఖాపరంగా ఎన్ని వత్తిళ్ళు ఉన్నప్పటికీ., దాన్ని మరోలా ప్రతిఘటించాలి తప్ప, ఎస్ఐ ఈ మార్గాన్ని తీసుకోకుండా ఉండాల్సిందనే బాధని అందరూ వ్యక్తం చేస్తున్నారు. భార్య-పిల్లలు-కుటుంబాన్ని ఆయన ఒక్కసారి ఆలోచించి ఉంటే బాగుండేదని ప్రతీ ఒక్కరూ అంటున్నా.,అంతా ఐపోయింది ఇక ఏదనుకున్నా తిరిగొచ్చేదేముంది కనుక.

### కేంద్ర హోంశాఖ ప్రతిపాదనలు అక్కరకు రావట్లేదా

కేంద్ర హోంమంత్రిత్వ శాఖ (బ్యూరోఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలెప్‌మెంట్ మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్) పోలీస్ ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలను పరిశోధించాలని సంకల్పించింది. “జిందాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిహేవియర్ సైన్సెస్” కి ఈ బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ సంజీవ్ పి సహానీ రీసెర్చ్‌డైరెక్టర్‌గా అసొసియేట్ మహాలక్ష్మి రాజగోపాల్, సోషల్ ఇన్విస్టిగేటర్‌లు వైదేహీమిశ్రా, చిన్మయికృష్ణ ఉదపూడి, ఐమన్‌సింగ్‌క్లేర్, షమా బానూహుస్సేన్ అబ్బాసీల బృందం ఈ ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలపై సమస్త కోణాల్లో పరిశోధించి 42 పేజీల నివేదికను 31 మార్చి 2013న కేంద్ర హోంశాఖకు అందించింది. అందులో వీరు కనుగొన్న అంశాలను బ్రీఫ్‌గా చెప్పుకుందాం.

### వృత్తిపరమైన ఒత్తిడిలే ప్రధాన కారణం

ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధన చూపించిన మార్గాలిలా ఉన్నాయి. 1.ఆత్మహత్యలకు గల కారణాలపై ప్రధానంగా దృష్టి పెట్టారు. 2. పై అధికారుల ద్వారా కింది సిబ్బంది ఏమేరకు ఒత్తిడికి గురవుతున్నారో చూశారు. 3.భవిష్యత్తులో ఈ విపరీతాలు ఇంకెన్ని అనర్థాలకు దారితీస్తాయో అనే అంశాన్ని పరిగణలోకి తీసుకున్నారు. 4. ఈ పరిస్థితులను అరికట్టడానికి అనేక ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ క్రమంలో ఆ మానసిక శాస్త్రవేత్తలు చెప్పిందేమంటే.,చాలా మంది వివాహిత పోలీస్‌లే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, 90శాతం శిక్షణా కాలంలోనే తట్టుకోలేక ఈ దుర్ఘటనలు నమోదయ్యాయని వివరించారు. 30 ఏళ్ళ వయసు పైబడ్డా వారిలో అపరిపక్వత కనిపించిందని, ఈ రంగాన్ని బాగా ఇష్టపడి కష్టపడి ఇందులో ఉద్యోగం సాధించిన వారుకూడా అధికంగా ఆత్మహత్యల్లో ఉన్నారన్నారు. వృత్తిలో క్లిష్టమైన అంశాలు, వాటిని పరిష్కరించుకోలేని మానసిక దౌర్భల్యం, అదేవిధంగా 20గంటలకు పైగా ఉద్యోగాలు చేయడం, ఏ సమయానికి ఎక్కడ డ్యూటీచేయాలో కూడా తెలియని స్థితిలో వారాలతరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం, తద్వారా అనేక దంపతుల మధ్యన తీవ్ర మనస్పర్ధలు చెలరేగి అనార్ధాలకు దారితీయడం వంటి ప్రధాన అంశాలపై వారు సవివరంగా నివేదించారు. పండుగలు ఇతరత్రా సంతోషాలు ఈ ఉద్యోగంలో అత్యాశే అనే అభిప్రాయం బలంగా ఉన్నదని, అందువల్ల నైరాశ్యం పేరుకుపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరో ముఖ్య విషయాన్ని కూడా వారు ఎత్తిచూపారు. ఈ విభాగంలో లంచాలకు అవకాశాలు మెండుగా ఉండటం, వాటికి అలవాటు పడ్డ పోలీస్ ఉద్యోగులు సమాజం తమను చిన్నచూపుచూస్తుందేమో అన్న అపరాధ భావంతో మానసికంగా కుమిలిపోవడం కూడా చాలామందిలో ఉన్నట్లు వెల్లడించారు. ఎంత చేసినా ప్రజలనుంచి నిరంతరం విమర్శలను ఎదుర్కొనే డిపార్ట్‌మెంట్ కావడం వల్ల ఇదికూడా వారి మానసికస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నట్లు నివేదించారు. ఇలా ఒకటి కాదు అనేక అంశాలపై వారు అధ్యయనం చేసి, సిబ్బంది నియామకాలు, తదుపరి శిక్షణా కాలంలోనే మానసికంగా వారు దృఢంగా ఉండేలా, ఎలాంటి సమస్యనైనా ధైర్యంతో ప్రతిఘటించే సత్తా చేకూరేలా తీర్చిదిద్దడానికి ఆసక్తికర రికమండేషన్స్ చేశారు. చివరిగా చెప్పేదేమంటే దేశవ్యాప్తంగా పరిశీలించినప్పుడు తెలంగాణాలోనే పోలీస్ ఆత్మహత్యలు దాదాపు లేవనే., నివేదికలు తెలియజేయడం సంతోషకరమైతే.,తమిళనాడు, మహారాష్ట్ర, జార్ఖండ్, తదితర మరో రెండు మూడు రాష్ట్రాల పరిధిలోనే 2018 డిశెంబర్ 31 నాటికి 940 మంది పోలీస్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు నివేదికలు కేంద్ర హోంశాఖకు అందాయి.

# చట్టాన్ని రక్షించే అధికారులే లంచగొండిలుగా మారారు

**చింతకాని,జూలై 7, ప్రభాతవార్త**

చట్టాన్ని రక్షించే అధికారులే లంచగొండిలుగా మారారని, అటువంటి అధికారుల వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగం ఎమ్మెల్యే పల్లా రాజశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఇటువలె పురుగుమందు తాగి బలనర్పణం పాల్పడిన భోజడ్ల ప్రభాకర్‌రావు కుటుంబాన్ని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో రైతు ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో అన్నపురెడ్డిపల్లి జానకి పురానికి చెందిన పిట్టల లక్ష్మయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకుని చనిపోయారని కొడంగల్ నియోజకవర్గంలో బొమ్మరాజుపేటలో బైరు నర్సింహులు అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అశ్వారావుపేటలో రెవిన్యూ మంత్రి చుట్టం అయినటువంటి సీఐ జితేందర్‌రెడ్డి వేధింపులు వలన దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని, అంతే కాకుండా కామేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో పచ్చిపాల బధ్రయ్య అనే రైతు కూడా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న మంత్రులకు చలనం లేకుండా పోవడం సిగ్గు చేటన్నారు. ఇలా కళ్ళ ఎదుటే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా గానీ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఉపయోగం లేకుండా పోయిందని ఆయన ధ్వజమెత్తారు. భోజట్ల ప్రభాకర్‌రావు అనే రైతు సాగు చేసుకుంటున్న... భూమిని కొందరు కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి 20అడుగు లతోటు వెడల్పుతో ప్రభాకర్‌రావు భూముల్లో ప్రొక్లైన్లతో కందకాలు తీయటం దుర్మార్గమైనటువంటి చర్యని ఆయన అన్నారు. నా భూమి సమస్యను పరిష్కరించండని రెవిన్యూ పోలీస్ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడం వలనే రైతు ప్రభాకర్‌రావు ఆత్మహ్‌త్య చేసుకోవడం జరిగిందన్నారు. నిత్యం చట్టాలను రక్షించి బాద్యత గత స్దానంలో ఉండవల్సిన అధికారులే లంచగొండిలా మారారని అధికారుల తీరుపై మండిపడ్డారు. కనీసం రైతులు గోడు పట్టించుకోకుండా రైతు సమ్స్యలపై పరిష్కారం మార్గం చూపకుండా “నిమ్మకు నిరేత్తినట్లు” వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభాకర్ చనిపోయి చాలా రోజులు అయినా గాని డిప్యూటీ సీఎంగా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి భట్టి విక్రమార్క ఇలా వచ్చి అలా పరామర్శంచి వెళ్ళిపోయాడు... తప్ప చేసేది ఏమీ లేదన్నారు. ఎ3గా ఉంచవల్సిన నింధితుడును ఏ 13గా మార్చి స్వయంగా నింధితుడు ఇంటికి వెళ్ళి పరామర్శించడమే కాకుండా తన కారులో ఎక్కించుకొని తిరుగుతున్నాడని, దీనిని బట్టి చూస్తే నింధితులకు కొమ్ముకాస్తున్నాడని స్పష్టంగా అర్దం అవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో న్యాయబద్దమైన స్దానంలో ఉండి నింధితులకు సపోర్ట్ చేయటం చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ప్రభాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, పిల్లల ఉన్నత చదువుకు సహకరించాలని రైతు ప్రభాకర్‌రావు ఎదుర్కొంటున్న భూ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీ తరుపున రైతు కుటుంబానికి రూ. 2లక్షలు ఆర్దిక సాయం అందజేశారు.

### ఆక్రమ కేసులకు భయపడేదే లేదు...

### పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ బృందం....

రైతు ప్రభాకర్ ఎదుర్కొంటున్న భూ సమస్యను పరిష్కరించేందుకు వెళ్ళినటువంటి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్యపై అక్రమంగా కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అటువంటి అక్రమ కేసులుకు భయపడేది లేదని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మదు పేర్కొన్నారు. భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య కేసులో ఎ3గా పెంట్యాల పుల్లయ్య పేరును చేర్చటంపై ఆదివారం వారి కుటుంబ సభ్యుల్ని టీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధుల బృందం పరామర్శించారు. ఆ కారణంగా కేసులు పెడితే అటువంటి వాటిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పుకోట్టేందుకు సిద్దంగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మదు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లింగాల కమల్‌రాజ్, రాకేష్‌రెడ్డి, జిల్లా నాయకులు గురజాల హన్మంతరావు, మంకెన రమేష్, బొడ్డు వెంకటరాములు, వేముల నర్సయ్య, బండి రామారావు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# హోటల్ వీ గ్రాండ్‌ను ప్రారంభించిన మేయర్

**ఖమ్మం ప్రభాత వార్త:**

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో గల 10వ డివిజన్ టేకులపల్లి బైపాస్ రోడ్డులోని హోటల్ వీ గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం పాల్గొని ఆదివారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజల్వన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగర ప్రజలకు రుచికరమైన భోజనం అందించి, అందరి మాన్నలు పొంది అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కుమ్మరి కుంట్ల ఈశ్వరి నారాయణ, కుమ్మరి కుంట్ల ప్రత్యూష సాయి ప్రతాప్లకు అభినందలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 34వ డివిజన్ కార్పోరేటర్ రుద్రగాని శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, నాగుల్ మీరా, పాలెపు వెంకటరమణ, మిక్కిలినేని నరేందర్, చావా శివరామకృష్ణ, రుద్ర గాని ఉపేందర్, జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష ఇవ్వాలి: సీఐటీయూ

### - రెండో రోజు కొనసాగిన అంగన్‌వాడీల రిలే దీక్షలు



కొత్తగూడెం టౌన్, జూలై 7 - ప్రభాతవార్త:

అంగన్‌వాడీల్లో పనిచేస్తున్న టీచర్లకు రిటైర్మెంట్ రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజు ఆదివారం జరిగింది. రిలే దీక్షలను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ దీక్షల్లో మాట్లాడారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 40 సంవత్సరాలుగా ప్రభుత్వం పని చేయించుకొని ఉత్తి చేతులతోటి ఎటువంటి పెన్షన్ లేకుండా అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించడం సరైంది కాదని అన్నారు. దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలను తీసుకొచ్చి వారి అన్ని అవసరాలు చూసుకొని విద్యాబుద్ధులు నేర్పిస్తున్న టీచర్లు, హెల్పర్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, ఈసం వెంకటమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, విజయశీల, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూముల ఆక్రమణలను నిలుపుదల చేయాలి




చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని కలివేరు గ్రామంలో 1980 నుంచి పోడు సేద్యాన్ని ఆదివాసీలు కొనసాగిస్తున్నారని, ఈ భూమి సుమారు 200ల ఎకరాలు ఉంటుందని, ఇందులో కొంత భూమికి పట్టాలు కూడా వచ్చాయని మిగతా భూమికి పట్టాలు రాకుండా ఆగి ఉండడంతో ఫారెస్టు అధికారులు భూములను ఆక్రమించడం చట్ట విరుద్ధమని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడుతూ .. అటవీ హక్కుల చట్టం ప్రకారం వీరి దగ్గర 2005 కంటే ముందు నుంచి సేద్యం చేస్తున్నట్లుగా చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నాయని, అయినా ఈ భూములను సేద్యం చేయనీయకుండా ఆదివాసీలపై 2003 నుంచి కేసులు నమోదు చేస్తూ వస్తున్నారని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని, భూముల ఆక్రమణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, పీవోడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇరువ సమ్మక్క, పోడు భూముల కమిటీ సభ్యురాలు మంగక్క, దుర్గమ్మ నాగలక్ష్మి, కక్నూరి ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, రాజమ్మ, పోడు భూముల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్‌లో జరిగిన తెదేపా సమావేశంలో హాజరైన భద్రాద్రి శ్రేణులు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైద్రాబాద్ ఎన్‌టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర టీడీపీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భద్రాచలంకు చెందిన కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్‌కుమార్, కోనేరు రాము, తాళ్ళూరి చిటిబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలానికి విభజన సమయంలో జరిగిన నష్టాని వివరించామని, భద్రాచలం అభివృద్ధి కోసం భద్రాచలం పునఃవైభవం కోసం ఆంధ్రాలో విలీనమైన ఐదు పంచాయతీలు భద్రాచలం పట్టణంలో కలపాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఏపీ సీఎం త్వరలో ఈ సమస్య పరిష్కారం కానుందని, ఇరు రాష్ట్రాల మంత్రులతో, అధికారులతో సబ్ కమిటీ వేసి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## వేతనాలను వెంటనే ఇప్పించండి

### -ఎమ్మెల్యేను కోరిన ఏరియా ఆసుపత్రి శానిటేషన్ వర్కర్లు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

వేతనాలను వెంటనే ఇప్పించండి అంటూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ వర్కర్లు ఆదివారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును కోరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ .. సుమారు 80 మంది శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, వివిధ విభాగాల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గత నెల 10వ తేదీన హస్పిటల్ ముందు ధర్నా చేసినప్పుడు స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినందున సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులందరూ కలిసి ఎమ్మెల్యే డా.తెల్లంకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ .. జూలై 8వ తేదీన ఏరియా హస్పిటల్ పాలకమండలి సమావేశం నిర్వమించి కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకుంటామని, సదరు కాంట్రాక్టర్‌ను టెర్మినెట్ చేయిస్తామని, వేరే కొత్త కాంట్రాక్టర్‌కు ఇచ్చి తక్షణమే జీతాలు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి, నాయకులు గడ్డం స్వామి, జీ.లక్ష్మణ్, ఎన్.నాగరాజు, రమా, నరసింహారావు, రమేష్, నరేంద్ర, రమణ, మమత, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోతుకూరి శ్రీకాంత్ అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... నీతి నిజాయతీ గల పోలీసు అధికారిగా పేరున్న ఎస్సై శ్రీనివాస్‌ను వేధింపులకు గురి చేసి ఆత్మహత్యకు పురికొల్పిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో దామెర్ల శ్రీనివాస్, దామెర్ల ప్రశాంత్, రమేష్, దున్నరావు, ప్రణయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఈతకెళ్లి బాలుని మృతి





బోనకల్, జూలై 07, ప్రభాతవార్త

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన ఘటన ఏపిలో కృష్ణాజిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి చెక్‌డ్యాం వద్ద ఆదివారం జరిగింది. అక్కడి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆరుగురు బాలురు చెక్‌డ్యాం వద్దకు ఈతకు వచ్చారని, ఇద్దరు ముందుగా ఈతకు దిగారని, మిగతా వారు ఒడ్డుమీద ఉన్నారని, ఆ ఇద్దరు ఈతకు దిగినపుడు మరింత లోతుకు వెళ్లి కేకలు వేయడంతో అక్కడ ఉన్న చేపలు పడుతున్న జాలర్లు గమనించి వెంటనే ఒకరిని కాపాడారని, మరో బాలుడు మరింత లోతులోకి వెళ్లడంతో వారు వెళ్లే లోపు మృతి చెందాడు. మృతి చెందిన బాలుడు బోనకల్‌కు చెందిన గుడిమళ్ల గోపాలరావు కుమారుడు సాయి (14) ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ శ్రీఆదర్శ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో కలిసి కృష్ణాజిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి చెక్‌డ్యాం వద్దకు ఈతకు వెళ్లాడు. తన స్నేహితుడుతో పాటు నీళ్లలో దిగాడు. మరింత లోతుకు వెళ్లడంతో జాలర్లు వెళ్లే లోపు మృతి చెందాడు. సాయి మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగి పోయారు. ఆ తల్లిదండ్రులు కడుపు కోతతో తల్లడిల్లి పోయారు. బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వత్సవాయి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీత్లా పండుగను ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున జరుపుకోవాలి



ఖమ్మం కల్చరల్, జూలై 7, ప్రభాతవార్త:

ఈనెల 9న సీత్ల పండుగను ఒకే రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకొని గోర్ బంజారా జాతీయ ఐక్యతను చాటాలని గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ స్థానిక బంజారా భవన్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.లచ్చునాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గోర్ బంజారుల పవిత్రమైన మొదటి పండుగ సీత్లా పండుగను రాష్ట్రమంతటా ఒకే రోజు నిర్వహించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు గోరు బంజార ప్రజలు ఇట్టి విషయాన్ని తమ తమ తండాలలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగాగాని సోషల్ మీడియా ద్వారా గాని తెలియజేసి ఒకే రోజు జరుపుకునే విధంగా కృషి చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి సెలవు దినం, ఆర్థిక సహాయం కోరే అవకాశం ఉంటుందని ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం పశువు సంపద బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి, పంట బాగా పండాలని ఏడుగురు వనదేవతలను ప్రతిష్టించి కొలిచే పవిత్రమైన ఈ సీత్లా పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గోర్‌బంజారా, ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య లచ్చునాయక్, కోశాధికారి ధారావత్ రాములు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరరావు, నాయకులు బి.దేవుల నాయక్, బానోత్ శ్రీధర్ నాయక్, మంగ్యానాయక్, కెస్యానాయక్, లునావత్ శంకర్ నాయక్, లునావత్ కృష్ణ నాయక్, కిరణ్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా ఉంచాలి

**-మూడు పంచాయతీలుగా విభజిస్తే**

**అస్తిత్వాన్ని కోల్పోతుంది : సీపీయం**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా కొనసాగించాలని, మూడు పంచాయతీలుగా విభజిస్తే భద్రాచలం తన అస్తిత్వాన్ని కోల్పోతుందని, భద్రాచలాన్ని మూడు పంచాయతీలుగా విభజించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీపీయంరాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం గ్రామపంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తూ చేసిన జీవోను రాష్ట్ర గవర్నర్ ఆమోదించడాన్ని తప్పుపట్టారు. దక్షిణ అయోధ్యగా పిలువబడుతున్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తే తన అస్తిత్వాన్ని కోల్పోతుందని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర విభజనలో భద్రాచలంకు ఆనుకుని ఉన్న ప్రాంతమంతా ఆంధ్రాలో కలవడంతో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని, పట్టణంలో సేకరించిన చెత్తను కూడా పారబోయడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని, స్మశాన వాటికను కూడా స్థలం లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలు చేస్తే పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని, అభివృద్ధికి ఆమడ దూరమవుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మూడు పంచాయతీల ప్రతిపాదనను ముందుకు తెచ్చిన సందర్భంగా ప్రజలందరూ ఆందోళన పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు అనివార్యంగా భద్రాచలం గ్రామపంచాయతీని ఒకే గ్రామపంచాయతీగా కొనసాగిస్తామని హామీలుగుప్పించాయని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభల్లో భద్రాచలం ఒకే గ్రామ పంచాయతీగా కొనసాగించేందుకు కృషి చేస్తామని ప్రకటించారని, నేడు మూడు పంచాయతీలుగా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలంను ఒకే గ్రామపంచాయతీగా కొనసాగించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, వై.వెంకటరామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, భూపేంద్ర, జీ.లక్ష్మీకాంత్, నాయకులు బీజేఎల్పీ దాసు, ఎంవీఎన్ నారాయణ, జీ.నాగలక్ష్మి, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీక్ అయ్యి వృధాగాపోతున్న నీరు

**-పట్టించుకోని అధికారులు**

*సారపాక, ప్రభాతవార్త :*



మండలపరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో గల పది రోజులుగా పైప్‌లైన్ లీకేజీ అయ్యి నీళ్లు వృధాగా పోతున్నాయి. అయినా పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులకు ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాదిమంది ఐటీసీకు వెళ్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇటువైపు గుండానే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు దర్శనానికి వెళ్తున్న పైప్‌లైన్ లీకేజీని ఎవరు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే వర్షాకాలం ,దానికి తోడు పైప్‌లైన్ లీకేజీ అయ్యి వృధాగా పోతున్న నీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులు స్పదించి పైపులైన్ మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఎస్సైను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మంద నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు, బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు చిప్ప రాజు, నాయకులు పోలుకొండ ప్రభాకర్, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడుమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు దాసరిసాంబ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ, మందక్రిష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడుదేపంగి రమణయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేపంగి రామచంద్ర, రావులపల్లి ఈశ్వరమ్మ, మిరియాల ముసలమ్మ, గంటా నరసింహారావు, రాయల వెంకటేశ్వర్లు,కొమ్ము పాపయ్య, బూసిపాక జయమ్మ, కేసుపాక పుల్లమ్మ, కేసుపాక పుల్లయ్య పాల్గొన్నారు.



## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం పాలకొల్లు చింతలతోటకు చెందిన వెంకటేశ్వరరావు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా ఉన్నారు.

## తీవ్ర జ్వరంతో వ్యక్తి మృతి

*సారపాక ప్రభాతవార్త:*



గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరం తో బాధపడుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్‌కు చెందిన భూక్య మహేష్(27) ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత 10 రోజులుగా తీవ్ర జ్వరంతో ఉండగా శనివారం భద్రాచలం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్ళగా మెరుగైన చికిత్స కొరకు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఉదయం ప్లేట్ లెట్స్ 12000లకు పడిపోగ ప్లేట్ లెట్స్ ఎక్కిస్తున్న సమయాన మృతిచెందినట్లు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే సారపాక ప్రాంతంలో జ్వరాల మరణాలు నిత్తకృత్యం అవుతున్నాయి. అధికారులు ఈ సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు నివారణ చర్యలు చేపట్టకపోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. మృతుడుకి భార్య, 5 సంవత్సరాల అబ్బాయి ఉన్నారు. మహేష్ మృతితో ఆయన కుటుంబం దిక్కులేని వారుగా నిలిచారు. ఇకనైనా అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రెండవ మహాసభలు

**-దుమ్ముగూడెం సీపీఐ అనుబంధ ఏఐకేఎస్ రెండవ మహాసభ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

సీపీఐ అనబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామం వద్ద వివిఆర్ ఫంక్షన్‌లో సోమవారం జరగనుంది. ఈ మహాసభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవ్వనున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలువురు నాయకులు హాజరవ్వనున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉపాధి హామీ పనిలో పనిచేస్తున్న కూలీల సమస్యలు చర్చించి ఈ మహాసభలో తీర్మానం చేయనున్నారు. ఏఐకేఎస్ జిల్లా రెండవ మహాసభలకు సీపీఐ సానుభూతి పరులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు రావులపల్లి రవికుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

*చర్ల, ప్రభాతవార్త :*

అశ్వారావుపేట పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్‌ను కులం పేరుతో వేధిస్తూ, అగ్రవర్ణాల అహంకారం ప్రదర్శిస్తూ నిత్యం వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వారిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎడెల్లి గణపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 30న ఆత్మహత్యకు పాల్పడ్డ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతిచెందిన నేపథ్యంలో జాతీయ మాలమాహానాడు కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చర్ల ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీనివాస్ కుటుంబానికి రూ.5కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, ఆయన భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని ఉద్యోగం నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు మోతుకూరి ప్రభాకర్, మండల అధ్యక్షుడు రుంజా రాజా, నాయకులు తోటమళ్ళ కృష్ణారావు, చినిగిరి సుధాకర్, కర్రి మోహన్‌రావు, పాల్గొన్నారు.



# కార్మికులకు కనీస సదుపాయాలను కల్పించాలి



కొత్తగూడెం టౌన్, జూలై7 - (ప్రభాతవార్త): నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం శేషగిరిభవన్‌లో కిన్నెరసాని వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ ప్రథమ సమావేశాన్ని పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య, నగేశ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా, కనీస వేతనాలను కల్పించాల న్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎర్రబెల్లి శంకర్, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, ప్రధాన కార్యదర్శి రఫీ ఎన్నికయ్యారు.

- ఎస్ఐ శ్రీనివాస్ మృతికి సంతాపం:

అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మరణం బాధకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా అన్నారు. ఆయన మృతిపట్ల పాషా స్పందిస్తు కొత్తగూడెం ప్రాంతంలో విధులను నిర్వహించి ప్రజలకు ఆయన అందించిన సేవలతో ఉత్తమ ఎస్ఐగా గుర్తింపు పొందారన్నారు. మృతిపై సమగ్ర విచారణను నిర్వహించి వారి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. పార్టీ తరపున తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

- విశ్రాంత ఉద్యోగికి సన్మానం:

మున్సిపల్‌శాఖలో ఉద్యోగ విరమణ పొందిన మర్రి లక్ష్మిని ఏఐటియుసీ, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివారం కొత్తగూడెంలోని ఉర్దూఘర్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగిగా అనేక దశాబ్దాలపాటు ఆమె అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి నగేశ్, నాయకులు అల్లి హనుమంతు, రాఘవులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ కే సాధ్యం

### - తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ, జూలై 7 - (ప్రభాతవార్త):



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులు కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని డీసీఎంఎస్ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్పనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని కొత్వాల ప్రారంభించి మాట్లాడారు.



సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రకటించిందని, వాటిలో ఐదు గ్యారెంటీలను ఇప్పటికే నెరవేర్చి తన చిత్తశుద్ధిని చాటిందని అన్నారు. పాల్వంచ పట్టణంలోని 817, 444, 923, 999 సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రూ.450 కోట్లతో బైపాస్‌రోడ్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాల్వంచలో సొంత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, జలీల్, రామకృష్ణ, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారీ, కనగాల నారాయణ, చింతా నాగరాజు పాల్గొన్నారు.

## నిందితులను శిక్షించాలి:జెట్టి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌ను వేధింపులకు గురి చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా బాధించిన నిందితులకు కఠిన శిక్ష వేయాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. దళితులు స్వేచ్ఛగా ఉద్యోగం చేస్తుంటే ఓర్వలేని కొందరు అతనిని వేధింపులకు గురి చేశారని వారికి తగిన శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన కొత్వాలకు ఘన సన్మానం



పాల్వంచ టౌన్, జూలై 7 - (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుకు పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. నూతనంగా నియమితులైన ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి,



పొంగులేటి, తుమ్మల, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో తమ నాయకుడు కొత్వాల అంటూ కొనియాడారు.

## శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

జూలూరుపాడు, జూలై 7 - (ప్రభాతవార్త):

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సై శ్రీనివాస్ తన మరణ వాంగ్మూలంలో పేర్కొన్న వారందరిపై చర్యలు తీసుకొని వారిని ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళిత ఎస్సై స్థాయి అధికారికి ఇలాంటి పరిస్థితి ఏర్పడినదన్ని బట్టి దళితులపై ఏ విధంగా వివక్ష కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, చెంగల గురునాథం, వలమల చందర్‌రావు, దెబ్బందుల సాయి, తిరుపతి, కనకయ్య, సురేష్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సీజనల్ వ్యాధులను నియంత్రించాలి: జేడీ రాజేశం

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై7 - (ప్రభాతవార్త):




వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ డైరెక్టర్ (టీబీ) రాజేశం అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో వైద్యశాఖ, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ రాజేశం మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణంలో మలేరియా, ఫైలేరియా, మెదడువాపు, డెంగీ, గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వ్యాధుల ప్రబలుతాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అనేక వ్యాధులను రాకుండా చూడవచ్చన్నారు. నీరు నిల్వలేకుండా చూస్తే దోమల సంచారాన్ని అరికట్టవచ్చని, దోమల నియంత్రణకు బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలన్నారు. జ్వరాల సర్వే చేసి, వైద్యశిబిరాలను నిర్వహించాలన్నారు. డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, జిల్లా వైద్యాధికారి భాస్కర్‌నాయక్, మలేరియా అధికారి స్పందన, పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమాధికారి ఇందిరా, డీటీసీఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యాధికారి సుకృత పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై7 - (ప్రభాతవార్త):

ప్రజావిజ్ఞప్తులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే కార్యక్రమంలో ప్రజలు వారి విజ్ఞప్తులు, సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలన్నారు. అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

## బొగ్గు గనుల వేలం వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ తీసుకునే కార్యాచరణపై కోర్ కమిటీ సమావేశం



కొత్తగూడెం, జూలై 7 - (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ తీసుకునే కార్యాచరణ పై కోర్ కమిటీ సమావేశం జరిగింది. స్థానిక గోదావరి ఖనిలో లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ తీసుకునే కార్యాచరణపై సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న గనుల వేలంకు వ్యతిరేకంగా యూనియన్ పరంగా తీసుకునే పలు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో నరసింహారెడ్డి, సిద్దంశెట్టి రాజమౌళి, ధర్మపురి, త్యాగరాజన్, అక్రం, వికాస్ కుమార్ యాదవ్, ఎండీ రజాక్, పీతాంబర రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*చండ్రుగొండ, జూలై 7 - ప్రభాతవార్త:*
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం చండ్రుగొండ మండల కేంద్రంలో జరిగింది. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకుడు చాపలమడుగు వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వారాది సత్యనారాయణ, బోగి కృష్ణయ్య, ఇనుముల పిచ్చయ్య, చాపలమడుగు రామరాజు, లక్ష్మణ్, కోండ్రు కుమార్, కాకటి నరేష్, వెంకటేశ్వర్లు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

*కొత్తగూడెం క్రైం, జూలై 7 - ప్రభాతవార్త:*



తడికలపూడి - చీమలపాడు రైల్వే స్టేషన్ మధ్యన ఒక గుర్తు తెలియని వ్యక్తి (పురుషుడు) శనివారం మృతి చెందినట్లు భద్రాచలం రోడ్ నుంచి డోర్నకల్ వైపు వెళునతన్న 17033 సింగరేణి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలపై కూర్చొని ఉండగా రైలు బండికి ఢీ కొని మృతి చెందాడు. రక్తపు గాయాలతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా తడికలపూడి రైల్వే స్టేషన్ మాస్టర్ 108 ద్వారా రైల్వే సిబ్బందిచే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్ల మద్య ఉంటుంది. వివరాలు తెలిసిన వారు ఆచూకీ కోసం 8712658589, 9494790619 నంబర్లకు సంప్రదించాలని రైల్వే ఎస్ఐ పి.భాస్కర్‌రావు తెలిపారు.

## హత్య రాజకీయలు చేసే పుట్టమధు..మహనీయుడా

*కాళేశ్వరం, జూలై 7, ప్రభాతవార్త*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ విలేకరుల సమావేశంలో



మాట్లాడిన బిఆర్ఎస్ మండల మహిళా నాయకురాలు కేదారి గీతను నోరు అదుపులో పెట్టుకోవాలని మహాదేవపూర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు లేతకరి రమ్య హెచ్చరించారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ పేరుతో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు దండుకున్న బిఆర్ఎస్ మంథని ఇంచార్జి పుట్ట మధుకర్ మహనీయుడా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయ సాధన కొరకు పని చేసిన స్వర్గీయ శ్రీపాదరావు తన తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తున్న మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు అని అన్నారు. మహనీయుల ఆశయ సాధన కొరకు పనిచేసిన స్వర్గీయ శ్రీపాద రావు తన తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని అన్నారు. మహనీయుల గురించి తెలియని గీత మీడియా సమావేశంలో మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహంపై ప్రెస్ మీట్ పెడితే తెల్లారేసరికి పెద్ద నాయకురాలు అవుతాననే భ్రమలో కేదారి గీత ఉందని అన్నారు. శ్రీపాద రావు ఎంతో మందికి ఆదర్శ వంతంగా సేవచేసారని మచ్చలేని నాయకుని విగ్రహం ఏర్పాటు చేస్తే రాజకీయం చెయ్యడం సిగ్గుచేటని మంథని ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుని గుర్తుగా మంథని ప్రాంతంలో విగ్రహాలు ఊరూరా తప్పకుండ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని గర్వంగా చెపుతాన్నాం. పుట్ట మధూకర్ విగ్రహాల ఏర్పాటులో అనేక మందిని ట్రస్న పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని వారన్నారు. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబును వారి తండ్రి విగ్రహంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌ది ముమ్మాటికి కుల దురంకార హత్యగానే భావిస్తున్నాం

**-ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్**

*కాటారం, జూలై 7, ప్రభాతవార్త*



ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌ది ముమ్మాటికి కుల దురంకార హత్యేనని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై గారు మరణించడం చాలా బాధాకరం, వారి ఆత్మహత్యకు కారణమైన జితేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బందిని కఠినంగా శిక్షించాలని, విధుల నుండి తొలగించాలని, శ్రీరాముల శ్రీనివాస్ గారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం మరియు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు డిమాండ్ చేస్తున్నది. న్యాయాన్ని కాపాడవలసిన పోలీస్ వ్యవస్థలోనే ఇలాంటి కుల వివక్షత ఉండడం వారిని అనునిత్యం అవమానిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ, విధులలో ఆటంకాలు చేస్తూ, చివరికి వారిని ఒంటరిగా చేసి ఆత్మహత్య చేసుకోవడానికి పురిగొలిపిన అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరినీ కఠినంగా శిక్షించాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## హే చిచ్చా..ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, జూలై 7, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న హే చిచ్చా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం ప్రారంభించారు. మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన కనపర్తి వెంకన్న కుమారులు వినయ్, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో హే చిచ్చా ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు కల్తీ లేని స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, విడిదినేఇ అశోక్, ఎండి చోటేమియా, మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, పోశాల మహేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్, నేరెళ్ల రాజు పాల్గొన్నారు.

## కాళేశ్వరం రెవెన్యూ ప్రోటోకాల్ అధికారిగా శ్యామ్

*కాళేశ్వరం, జూలై 7, ప్రభాతవార్త*
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం రెవెన్యూ ప్రోటోకాల్ అధికారిగా మహాదేవ పూర్ తహసీ ల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పూతల శ్యామ్‌ను నియమిస్తున్నట్లు తహసిల్దార్ ప్రహలాద్ తెలిపారు. గతంలో ఇక్కడ ప్రోటోకాల్ అధికారిగా నీటిపారుదల శాఖ నుండి డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించిన బండి మహేష్ డిప్యూటేషన్ రద్దు కావడంతో శ్యామ్‌ని నియమించినట్లు వారు తెలిపారు.

## సింగరేణి బ్లాకుల వేలంపాటను వెనక్కి తీసుకోవాలి

*కాటారం, జూలై 7, ప్రభాతవార్త*
సింగరేణి బ్లాకుల వేలం పాటను వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణిని ఈ తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయవద్దని అన్నారు. సింగరేణినీ కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్‌కు కూడా పిలుపునిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా నిలబడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికుల సమ్మె చేపట్టడానికి కూడా సిద్దంగా ఉన్నారని తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## రంగాకిరణ్‌పై ఆరోపణలు అవాస్తవం



*లక్ష్మీదేవిపల్లి, జూలై 7 - ప్రభాతవార్త:*
బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్‌పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ అన్నారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండలో జరిగిన సమావేశంలో గాంధీ మాట్లాడుతూ.... పార్టీ నుంచి బహిష్కరించిన కొందరు వ్యక్తులు, కొందరి ప్రోత్బలంతో పార్టీని, పార్టీ నాయకత్వాన్ని చులకన చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. దమ్మపేటకు చెందిన కొందరు వ్యక్తులు పార్టీ కార్యాలయానికి వచ్చి మాకు సంబంధించిన కమ్యూనిటీ వాళ్లకే మండల అధ్యక్షుడు పదవి ఇవ్వాలని జిల్లా అద్యక్షుడిని బ్లాక్ మెయిల్ చేశారని అన్నారు. పార్టీ సిద్దాంతాలు అనుసరిస్తూ జిల్లా అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శిని ఇంచార్జిగా నియమించారని, దాన్ని మనసులో పెట్టుకొని కొందరు కావాలని ఇలా చేస్తున్నారని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. ఈ సమావేశవంలో వెంకటేశ్వర్లు, గౌరి లక్ష్మీనారాయణ, తండా సతీష్ పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ వాచర్ మృతి

*చండ్రుగొండ, జూలై 7 - ప్రభాతవార్త:*



మండలంలోని తిప్పనపల్లి బీట్‌లోని సూదిగుట్ట సమీపంలోని ప్లాంటేషన్ వాచర్ గుగులోత్ లాల్‌సింగ్ (55) ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు తిప్పనపల్లి బీట్ ఆఫీసర్ సుమన్ తెలిపారు. బీట్ అధికారి కథనం ప్రకారం... తుంగారం పంచాయతీ టేకులబంజర్ గ్రామానికి చెందిన లాల్‌సింగ్ తిప్పనపల్లి బీట్‌లోని సూదిగుట్ట ప్రాంతంలోని ప్లాంటేషన్‌లో గత కొంత కాలంగా కాపలాదారుడు (వాచర్)గా పనిచేస్తున్నాడు. ఆదివారం సైకిల్‌పై ప్లాంటేషన్ వద్దకు వస్తుండగా మార్గమధ్యలో అధిక రక్తపోటు పెరగడంతో సైకిల్‌పై నుంచి పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రామవరం రేంజి అధికారి ఉమ, సెక్షన్ ఆఫీసర్ మస్తాన్‌రాజులు మృతదేహానికి నివాళులర్పించారు.

## ఘనంగా కృష్ణ మాదిగా జన్మదిన, ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

*గణపురం, జూలై 7, ప్రభాతవార్త*
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్బావ దినోత్సవ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్ బోల్లి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుమూల ఎల్లస్వామి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తిక్క సంపత్, ఆలూరి మొగిలి, తిక్క రాధాకృష్ణ, చిలువేరు దయాకర్, ఆరుముళ్ళ ప్రభాకర్, కొంపెల్లి సాంబయ్య, యూత్ నాయకులు మేకల బబ్లు, సామర్ల సంపత్, ఇంజపెల్లి షోలేమాన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందచేయాలి

## -టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్




*జనగామ టౌన్, జూలై 7 ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో, మోడల్‌స్కూళ్లలో కేజీబీవీ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్ల నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆదివారం జరిగిన సంఘ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదిన్నర కాలంగా కొనసాగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సజావుగా సాగడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషిని అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఇప్పటికే బకాయిపడ్డ ఐదు విడతల కరువుభత్యాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే చెల్లించాలని, జీపీఎఫ్ పార్ట్‌ఫైనల్ దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో విద్యను కాషాయికరణం చేసే కుట్ర చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు కనీస వయస్సును ఆరు సంవత్సరాలు చేయడం ఆ వయసుకు ముందున్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరకుండా నిలువరించడమేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి హేమలత, కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, జ్యోతి, శ్రీహరి, మహ్మద్ ముషీర్‌ఖాన్, పత్తివెంకటాద్రి, కృష్ణ, తోట వెంకటేశ్వర్లు, వివిధ మండలాల బాధ్యులు వీరమల్ల బాబయ్య, గుండె కనకయ్య, బేతి శ్రీధర్, ఆగయ్య, డోకురి రాములు, జంపయ్య, గెజిటెడ్ హెచ్‌ఎం పోతుగంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం

## ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్



*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 ప్రభాతవార్త :*

సమానత్వం సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం అని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేయూ మొదటి గేటు వద్ద ఎంఎస్‌ఎఫ్ కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరోసభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకుల కుట్రలను ఛేదిస్తు ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ స్వార్థపరులు కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30ఏళ్లుగా సజీవంగా నిలబడిందంటే మందకృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణం అన్నారు. ఇన్ని ఏండ్లపోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతోపాటు మొదటిదశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందన్నారు. మాదిగలకోసమే పోరాటం ప్రారంభించినా అన్నివర్గాల సంక్షేమంకోసం పోరాటం చేస్తుందన్నారు. సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామని అన్నారు. 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్న మాదిగ ప్రజలకు ఉద్యమానికి అండదండలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి, ఎంఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, ఎంఎస్‌ఎఫ్ కేయూ ఇన్‌చార్జి డా.వడ్డేపల్లి మధుకర్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా మంద నరేష్, యువసేన నాయకులు పుట్ట భిక్షపతి, స్వేరో స్టూడెంట్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీ పాలకవర్గం సభ్యుల పదవీ వీడ్కోలు ఆత్మీయ సమావేశం

*పాలకుర్తి, జూలై 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్‌ఎస్‌పార్టీకి చెందిన జడ్పీటీసీలు,ఎంపీపీలు,జడ్పీ కోఆప్షన్ సభ్యులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యుల ఐదుసంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారిని దయాకర్‌రావు సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా నిరంతర తపన, జీవితం ప్రజాసేవకే అంకితమని, రాజకీయాల్లో ప్రవేశించింది ప్రజల సేవ చేయాలని, దయన్న ఉన్నాడనే నమ్మకం ధైర్యం ఉంచండి చాలు ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు కృషిచేస్తానని అన్నారు. రానున్న కాలంలో మనకు మంచి భవిష్యత్ ఉండబోతుందని తెలిపారు. ఎవరై అధైర్య పడవద్దని అందరికి అండగా ఉంటానని, ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. పార్టీ ముఖ్యనాయకులు మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్‌లు, మండల పార్టీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# ధోని జన్మదినం సందర్భంగా చిన్నారులకు భోజనం ఏర్పాట్లు

*జనగామ టౌన్, జూలై 7 ప్రభాతవార్త :*

ఇండియన్ క్రికెటర్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని జన్మదినం సందర్భంగా ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని అతిథి గురుకుల్ చిన్నారులు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసినట్లు జనగామ ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షులు దేవరాయ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు చిన్నారులతో కలిసి కేక్‌కట్‌చేసి మహేంద్రసింగ్ ధోని జన్మదిన వేడుకలు నిర్వహించి అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ ఉపాధ్యక్షులు చొప్పరి ప్రశాంత్, యాత్రాసి శ్రావణ్, దేవరాయి శ్రావణ్, ఆరేళ్ల మహేందర్, ముత్తినేని రాజేష్, చిన్నారులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల దండోరే మాదిగ దండోరా

*రఘునాథపల్లి, జూలై 7 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్‌చార్జి దర్శనాల రవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం అనే నినాదాలు మందకృష్ణ మాదిగ ఆధ్వరయంలో ఎమ్మార్పీఎస్ ఏర్పడి నేటికి 30ఏళ్లు అవుతుందని, ఈ కాలంలో ఎమ్మార్పీఎస్ మాదిగల హక్కులను పరిరక్షించడమే కాకుండా సమాజంలో బతుకుతున్న సబ్బండ వర్గాల పేదప్రజల కోసం కూడా పోరాటం చేసింది కాబట్టే అది మాదిగ హక్కుల దండోరా కాదు మానవ హక్కుల దండోరా అని అన్నారు. 30ఏళ్లుగా ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించేంది మాత్రం మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ మాత్రమే మా నాయకుడు కృష్ణ మాదిగ అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్‌కిరణ్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నక్క సురేష్; దళిత నాయకులు కొమ్మురాజు, బిర్రు మధు, గడ్డం నగేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కడారి శ్రీకాంత్, కడారి విక్రమ్, బొట్లనాగరాజు, దర్శనాల సౌశ్నవ్, కడారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*పాలకుర్తి, జూలై 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఏర్పడి 30సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపల్లి యాదగిరిస్వామి, జలగం నరేష్, దండు రామచంద్రు, అశోక్, గంపల నాగరనాజు, సాయిలు, అరుణ, కాలమ్మ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరహ జన్మదినం సందర్భంగా చిన్నారులకు స్వెటర్ల పంపిణీ

*జనగామ టౌన్, జూలై 7 ప్రభాతవార్త :*

అరహ జన్మదినం సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు స్వెటర్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా జనగామ అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, సలహాదారుడు వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ ఆరహ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు గొర్రె బాలకృష్ణ-అఖిల జనగామ పట్టణంలోని గ్రేన్‌మార్కెట్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న గుడిసెవాసులలోని నిరుపేద కుటుంబంలోని చిన్నారులకు దోమల బెదకు



వర్షాకాలంలో చలి తీవ్రత దృష్ట్యా 20మంది పిల్లలకు స్వెటర్లను పంపిణీ చేసిన ఆరహ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతీ ఒక్కరూ ఏదైనా సందర్భంగా అమ్మఫౌండేషన్ ఆలోచన, ఆశయాలలో పాలుపంచుకొని భాగస్వాములు కావాలని, నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలబడాలని ప్రజలకు,యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, సల్ల మహేష్, మద్దెల కార్తిక్, బింగి నరసింహులు, చిక్కుడు నాగేష్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లతో.. సందడి



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : వర్షాకాలం వచ్చిందంటే అన్నింటికి సీజన్లు మొదలైనట్లే. అందునా ముఖ్యంగా రైతన్నలకు. ఏముంది మొన్న తొలకరి జల్లులతో రైతుల జీవితాలు పులక రించాయి. దేవుళ్ళకు మ్రొక్కుబడులు చెల్లించి వరి నారుమడులను వేశారు. తర్వాత రైతన్నలు పొలాల్లో దుగాలు తీస్తూ, దుక్కులు చేస్తూ బిజి బిజీగా మారారు. ప్రొద్దున్నే తమ పశువులతో పొలంబాటకు వెళ్ళి సాయంత్రం సమయంలో గానీ మళ్ళీ ఇంటి దారి పట్టడం కుదరనంత బిజీ అయ్యారు. ఇక మహిళల విషయానికి వస్తే తన కుటుంబ యజమాని కి పొలానికి సద్దిపట్టుకొని వెళ్ళి తాను కూడా పొలం పనులు చూసుకుంటూ బిజీగా ఈ నాలుగు నెలల పాటు కాలం గడుపుతారు. నిత్యం రోడ్లకు ఇరు ప్రక్కల చక్కని పచ్చని ఆహ్లాదభరితమైన వాతావరణంలో , రైతుల హడావిడితో మరో ప్రపంచాన్ని తలిపించేలా పల్లె వాతావరణం చూడముచ్చటగా ఉంటుంది. సాయంత్రం సమయంలో తన తోటి ప్రక్కన రైతుతో ఏ పంటలు వేశారు...?ఏ ఎరువులు వేయాలంటూ...? రోజంతా చర్చలు .. ఇలా ఈ వర్షాకాలం సీజన్ లో రైతులంతా బిజీబిజీగా సందడి గా ఉంటారు. ఈ పరిస్థితులను తెలియజేస్తూ రైతాంగం కోసం మరికొన్ని విషయాలతో ప్రభాతవార్త కధనం అందించాలనే ఈ చిరు ప్రయత్నం.

మన ప్రక్కనే ఉన్న చైనా వంటి దేశాలలో వరి ధాన్యాన్ని ఎకరానికి సగటున 60 నుండి 70 బస్తాల వరకు పండించగలుగుతున్నారు. మరి మన ప్రాంత రైతులు మాత్రం ఎకరానికి సగటున 30 నుండి 45 వరకు పండించడానికే ఎన్నో అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. దానికి కారణం ఎమిటి...? పంటలకు అవసరమైన భూసారం లేకపోవడమా..? లేక ఏఏ సమయంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలనే అవగానా లోపమా..? అనే చర్చలు ప్రతి రైతును ప్రశ్నిస్తున్నాయి.మరి ఇలా కాలన్ని వృదా చేసుకుంటూ తక్కువ పంటలను పండిస్తూ రైతులు నష్టపోతుంటే లాభాలు గడించేది ఎప్పుడనే ప్రశ్న కూడా తలెత్తక మానదు. ఎక్కడ నష్టపోతున్నామో తెలుసుకొని దానిని అదిగమించే ప్రయత్నం చేస్తేనే వరి సాగు వలన కూడా అధిక లాభాలు పొందవచ్చునని రైతులు గ్రహించాలి. ముఖ్యంగా వరి సాగు విధానంలో నీటి యాజమాన్య పద్దతికి ప్రాధాన్యత ఇవ్వాలి.

### నారుమడిని ఎలా వేయాలి :

విత్తనాలను 24 గంటల ముందు నానబెట్టాలి. నానబెట్టేముందు కెజి విత్తనాలకు 10గ్రాముల చొప్పున సోడోమొనాస్ ఫ్లోర్‌సెన్స్ ను ఆ నీటిలో కలపాలి.దానిని రైతుల వ్యవసాయ పొలంలో ఒక ప్రక్కన బెడ్ లాగా ఏర్పాటు చేసుకొని పెంచాలి. దాని వలన చిన్న వేరుతో పాటుగా తిరిగి తీసుకునే అవకాశం ఉంటుంది. గతంలో దమ్ముచేసి వాటిపైన (నానబెట్టిన ధాన్యాన్ని) విత్తనంపు గింజలను చల్లేవారు. అలా కాకుండా రైతుకు అవసరమైన 2 కేజిల విత్తనాలా..? లేక 3 కేజిల విత్తనాల..? వాటికి సరిపడు స్ధలాన్ని వరిపొలంలో ఒక చోట తీసుకొని, దానిలో పై భాగాన మట్టి ,వర్మికంపోస్టు, వీలైతే కోకో పీచు,లేదంటే బాగా కుళ్ళిన పశువుల ఎరువులు కలిపి మిశ్రమాన్ని చల్లాలి. ఇంతకు ముందు 24 గంటల సేపు నానబెట్టిన వరి విత్తనాలను తీసుకొని గోనే సంచిలో వేసి పూర్తిగా దానిపైన తడిమొత్తం ఆరిపోయేంతవరకు గట్టిగా మూటగట్టి దాని పైన బరువునుంచి మొలకెత్తే విధంగా చేయాలి.

వాటిని తీసుకొనివచ్చి ఏదైతే మట్టి మిశ్రమం సిద్ధంగా ఒక చోట ఏర్పాటు చేసుకున్నామో దానిపై చల్లాలి.దీనిపైన మళ్ళీ కలిపిన మట్టి మిశ్రమాన్ని పలుచగా చల్లాలి. పక్షులు గానీ మరే ఇతర జీవులు నాశనం చేయకుండా వరిగడ్డితో కప్పిఉంచాలి. విత్తనాలు మొలకెత్తి కొద్దిగా నారు బయటకు వసచ్చే సమయంలో వరిగడ్డిని తొలగించవచ్చును. ఈ పద్దతిలో చాలా తక్కువగా నీటి అవసరం ఉంటుంది. నారుమడికి బెడ్ లు ఏర్పాటు చేసే సమయంలోనే సోడోమొనాస్ ఫ్లోర్‌సెన్స్,ట్రైకోనిర్మాబెరిడి నీటిలో కలిపి పిచికారి చేస్తే భూమిలోపల ఉన్న క్రిమికీటకాలు అంతరించే అవకాశం ఉంది. వ్యాధినిరోధక శక్తి మొక్కలకు పెరుగుతుంది.

### నారుమడిని పెంచే విధానం : .....

ప్రస్తుత కాలంలో రైతులు చాలామంది ఎన్నో విధాలుగా వ్యవసాయం చేస్తుంటారు. ముఖ్యంగా వరి సాగు విషయానికి వస్తే మొదటిగా నారుమడిని పెంచే విధానం గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. వరి సాగులో అనేక రకాల విధానాలు ఉన్నాయి. కొంతమంది శ్రీ పద్దతిలో, మరికొంతమంది డ్రమ్ము సీడర్ ద్వారా మరి కొంతమంది గొర్రె ద్వారా విత్తుకుంటూ ,మరికొంతమంది పాతపద్దతిలోనే సాగు చేస్తున్నారు. అన్నింటికన్నా దిగుబడి ఇచ్చేది మాత్రం శ్రీ పద్దతి. ఏ పద్దతి లోనైనా సరే వరి నారుమడి పెంచే టప్పుడు ఏ రకం వరి విత్తనాలకైనా నారుమడి వేసినతర్వాత షుమారుగా 15 రోజులవరకు బయటినుండి లభించే ఆహార పోషకాలతో అవసరం ఉండదని కొందరు సీనియర్ రైతులు





వెల్లడిస్తున్నారు.అంటే వరి విత్తనాలు వేసినతర్వాత వాటంతట అవే ఆహారాన్ని తీసుకొని నారు వస్తుంది. అలా కాకుండా నారు త్వరగా రావాలని విత్తనాలు చల్లిన నాటినుండి ఎరువులు. పురుగుమందులు వంటివి పిచికారి చేయకూడదు.

### నాటు వేసే విధానం :

ఎదిగిన నారును తీసుకొని దాదాపుగా 12 రోజుల నుండి 15 రోజుల లోపుగానే నారు వేయాలి. 15 రోజులు దాటిన తర్వాత వేస్తే ఒక్కోరోజు ఆలస్యానికి ఒక్కో బస్తా దిగుబడి తగ్గిపోతుంది.దిగుబడి తగ్గడానికి ఇదే ప్రధాన కారణం.ప్రతి రైతు సాధారణంగా ఆలోచించేది నారుమడి వేసిన 20రోజుల నుండి 22 రోజుల తర్వాత గానీ నాట్లు వేయడానికి ముందుకు వస్తుంటారు. ఎందుకంటే పట్టుకోవడానికి నారు అనుకూలంగా పెరుగుతుందని, నాటు వేయడానికి షుమారుగా 6 అంగుళాల లోతుగా వెళుతుందని రైతుల ఆలోచన ఉంటుంది. కానీ ఇది సరైనది కాదంటున్నారు పరిశీలకులు. చిన్న నారుమడి నుండి వచ్చిన మొక్కలద్వారానే దిగుబడి అధికంగా వస్తుందంటున్నారు.

ఎదిగిన నారును తీసుకొని సాధారణ పాత పద్దతిలో నాటు వేసినట్లైతే ఒక్కో చోట 7నుండి 8 మొక్కలను చేతితో నాటు తుంటారు. అలా నాటడం వలన దిగుబడి తగ్గుతుందని పరిశీలకులు తెలియజేస్తున్నారు.

ఒకటి లేదా రెండు మొక్కలను మాత్రమే నాటాలని వివరిస్తున్నారు. దీని వలన అనేక రకాల అనర్ధాలు ఉంటాయని తెలుస్తుంది.దమ్ము చేసిన తర్వాత కొద్దిగా నీటిని ఉంచుకొని 12 రోజుల నుండి 15 రోజులలోగా వచ్చిన నారుమొక్కలను రెండింటిని లేదా మూడింటిని తీసుకొని అడుగు అడుగు దూరంలో నాటాలి. మూడు రోజుల తర్వాత మాత్రమే నీటిని పెట్టాలి. నీరు అధికంగా అంగుళం ఎత్తువరకు మాత్రమే ఉంచాలి. వరికి ఎక్కువ నీరు అవసరం లేదు. నిల్వ ఉండనవసరం లేదు. కలుపు రాకుండా ఉండేందుకు మాత్రమే అధికంగా నీటిని ఉంచుతున్నారు. కేవలం తేమ ఉంటే చాలు అధ్భుతంగా దిగుబడి వస్తుంది. వేరు వ్యవస్థకు ఆక్సీజన్ కూడా అందాల్సిన అవసరం ఉంది. నీరు ఎక్కువుగా ఉండటం వలన దుబ్బు కూడా కుళ్ళే అవకాశం ఉంటుంది. అంగుళం లేదా రెండు అంగుళాల ఎత్తు మాత్రమే నీటిని ఉంచాలి. రెండు లేదా మూడు నారుమొక్కలను నాటిన వాటినుండి ఎక్కువుగా ధాన్యపు కంకులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదే కుచ్చులాగా ఒకే చోట పది మొక్కలు గుచ్చిన దాని వలన పిలకలు పెరగక ధాన్యం వచ్చే అవకాశాలు తక్కువుగా ఉంటాయి.

### దమ్ము ఎలా చేయాలి ..? :

చాలా మంది రైతులు సహజంగా చేసే పద్దతి ట్రాక్టర్ ద్వారా ఇష్టమొచ్చినట్లు దమ్ము చేస్తారు. మోకాలి లోతువరకు దమ్ము చేయడం ఎన్నో సార్లు గమనించాం. మోకాలి లోతులో వ్యవసాయ భూమిలోని మట్టిని క్రిందినుండి పైకి, పై నుండి క్రిందికి అదే పనిగా తిరగేస్తే భూమి ఉపరితంలో 8 అంగుళాల మేరకు ఉన్న పోషకవిలువలు పైనుండి క్రిందికి వెళ్ళే అవకాశాలు అన్నాయి. ఇది తప్పుడు విధానం అంటున్నారు రైతు శాస్త్రవేత్తలు. 10 అంగుళాల లోతుకు మించి దమ్ము చేయడం శ్రేయస్కరం కాదంటున్నారు. తర్వాత ముఖ్యమైన విషయం లెవల్. అంటే దమ్ము చేసిన మట్టి పొలంలో సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి. ఒక చోట ఎక్కువగాను, మరొక చోట తక్కువగాను ఉండకూడదు. నీరు సమానంగా నిలిచేలా చూసుకోవాలి.500 కెజిల పశువుల ఎరువులో జీవన ఎరువులు, జీవ నియంత్రకాలను వృద్ధి చేసుకున్న మిశ్రమాన్ని దమ్ము చేసుకున్నదానిపైన చల్లాలి.దీనిని నారుపోసే సమయంలోనే మరొక చోట ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. ఇప్పుడు అది అవసరానికి ఉపయోగపడుతుంది. నారుమడి వేసే రోజే దీనిని కూడా సిద్ధంగా తయాచుచేయాలి.

దీనివలన అన్ని రకాల సూక్ష జీవులు నశించి పోయి, తర్వాత దశలలో పంటకు వేసే రసాయనాలను ఉపయోగపడేలా చేస్తుంది. ఎటువంటి తెగుళ్ళు రాకుండా కాపాడుతుంది. రైతులు ఈ విధానాలను పాటించి అథ్యధికంగా దిగుబడిని సాధించి . రైతే దేశానికి వెన్నెముక అనే నినాధాన్ని నిజం చేస్తారని ఆశిస్తూ , మీ కోసం సేకరించిన కొన్ని వివరాలను మీ ముందుకు తీసుకురావడం జరిగింది.

# కానరాని రైతు నేస్తాలు!



**పెరిగిన సాగు పెట్టుబడులు**

**కనుమరుగవుతున్న కాడెడ్లు**

**భారంగా మారిన పశుపోషణ**

**అందుబాటులోకి అధునిక వ్యవసాయ పరికరాలు**

కరకగూడెం,ప్రభాతవార్త: వ్యవసాయ పనులకు అన్నదాతలకు అండగా ఉండే కాడెడ్లు, ఎడ్లబండ్లు క్రమంగా కనుమరుగవుతున్నాయి. పెరుగుతున్న యాంత్రికరణ జీవన విధానం,పశుపోషణ భారంగా మారడంతో కాడెడ్లు ఎడ్లబండ్లు పూర్తిగా ఆదరణ కోల్పోతున్నాయి. ఒకప్పుడు వ్యవసాయం చేయాలంటే తప్పనిసరిగా కాడెడ్లు,ఎడ్లబండ్లు అవసరముండేది. పండించిన పంట ఉత్పత్తులను తీసుకెల్లేందుకు,బంధువులు ఇళ్లకు,ఏ శుభకార్యానికైనా వెళ్లాలంటే గ్రామాల్లో ఎడ్లబండ్లపైనే ప్రయాణం చేసేవారు.ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా మారిపోయింది.పశుపోషణ భారమవ్వడం.. అధునిక యంత్రాలు, ట్రాక్టర్ల వాడకానికి మొగ్గు చూపడంతో వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది..

### పెరిగిన యంత్రాల వినియోగం

వ్యవసాయ పనులకు కూలీల పై అధారపడకుండా విత్తనం వేయడం మొదలు రైతులు యంత్రాలపై ఆధార పడుతున్నారు. గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనులు చేసేందుకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు.ఒకప్పుడు పశువుల పేడను పంటకు ఎరువుగా ఉపయోగించే వారు.పోలాల్లో 4 నుంచి 5 సార్లు గుంటకలు తిప్పి కలుపు తొలగించేవారు.దుక్కి దున్ని తర్వాత కాడెడ్లతో కరిగట్టు చేసేవారు.బురదగొర్రు తిప్పేవారు.పైరు పంటుకు రాగానే వరి కోసినప్పటి నుంచి మొదలుకొని పంటను ఇంటికి తీసుకొచ్చేవరకు పశువులను ఉపయోగించే వారు.

### అందుబాటులోకి నూతన పరికరాలు

సాగులో ఎక్కడ చూసినా సాంకేతిక పరిజ్ఞనం అందిపుచ్చుకొని యంత్రాలు



అందుబాటులోకి వచ్చాయి.ప్రధానంగా తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో పంటను సాగు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.పల్లెల్లో యాంత్రల వినియేగం రోజు రోజుకు పెరుగుతందని చెప్పొచ్చు.రైతులు దీనిపైనే అధారపడి సాగుచేస్తున్నారు.

### భారంగా పశుపోషణ ..

పశుపోషణ భారం కావడంతో పొలం పనుల్లో ఎడ్ల వినియోగం తగ్గిపోయింది.నాడు ప్రతి గ్రామంలో అధిక శాతం రైతు కుటుంబాల్లో ఎనలేని పశు సంపద ఉండేది.అందులో పాడి పశువులతో పాటు కాడెడ్లు కూడా ఉండేవి.ప్రస్తుతం జత ఎడ్లు కొనుగోలు చేయాలంటే వాటి ఖరీదు రూ.1లక్ష పైనే పలుకుతుంది.దీనికతోడు కరువు కాలంలో వాటి పోషించడం భారమవుతుంది.సన్న,చిన్న కారు రైతులు దున్నటం మొదలు కొని పంట చేతికంది వచ్చేంత వరకు యాంత్రీకరణ సాయం తీసుకుంటున్నారు.దిగుబడులను ట్రాక్టర్‌తో తీసుకరావడం జరుగుతుంది.అన్నదాతలు కూడా పశువుల పెంపకానికి ఆసక్తి చూపడం లేదు.దీటి కారణంగా ఎడ్లు గ్రామాల్లో రోజురోజుకూ కనిపించడం తగ్గుతుంది..



# ఎం.పి. రఘురాంరెడ్డిని సన్మానించిన సిపిఎం నేతలు

కార్పోరేషన్, జులై 7, ప్రభాతవార్త : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ఎం.పి.గా ఎన్నికైన తర్వాత ఖమ్మం పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యలయం సుదరయ్య భవన్‌కు ఆదివారం వచ్చిన సందర్భంగా ఆయనను పార్టీ జిల్లాకమిటి శాలువా కప్పి సన్మానించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డిని అభినందించారు. ఇండియా కూటమిలో భాగంగా మతతత్వ బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఎం.పి. అభ్యర్థి గెలుపుకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతిచ్చిందనితెలిపారు. ఖమ్మం ఎం.పి.గా రామసహాయం రఘురాంరెడ్డి జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకొని వాటిపరిష్కారం కోరకు కృషి చేస్తారని ఆశిస్తున్నామని, సీతారామ ప్రాజెక్టు ద్వారా అందే నీరు జిల్లాలో ఉన్న రైతులందరికి ఉపయోగపడే విధంగా పాలేరు వరకు నీరు అందించేదుకు కృషి చేయాలని కోరారు. అలాగే సూర్యాపేట దేవరపల్లి అమరావతి నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేలలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం విషయంలో నేషనల్ హైవేస్ అథారిటీస్ అధికారులతో సంప్రదించి రైతులకు మెరుగైన ప్యాకేజీ అందించాలని కోరారు. ఎం.పి. రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు తనకు మద్దతినిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపును అందరి విజయంగా భావిస్తానని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తన వంతుగా లోక్‌సభలో గళం విప్పుతానని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాని, ఏ సమస్య



వచ్చినా నేరుగా కలిసి విన్నవించుకోవచ్చునని అభయమిచ్చారు. జిల్లాలో అందరినీ కలుపుకొని వారితో మాట్లాడి అక్కడున్న సమస్యలపైన చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, ఇతర విద్యా సంస్థలు తదితర అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. జిల్లాకు రావల్సిన కేంద్రీయ, నవోదయ విద్యాలయాల కొరకు కృషి చేస్తామని అన్నారు. కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధ్యయనంచేసి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీఇచ్చారు.

ఈకార్యక్రమంలో సిపిఎం. రాష్ట్రకమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, సిపిఎం రాష్ట్ర ఆయకులు ఎం.సుబ్బారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు,జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, పిన్నింటి రమ్య, ఎస్.కె. బషీరుద్దిన్, ఆర్. ప్రకాష్, బదారు రమేష్, పారుపల్లి ఝాన్సీ, నాయకులు బొడపట్ల సుదర్శన్, బండారు యాకయ్య, నర్రా రమేష్, విప్లవ్ కుమార్, వై.రామారావు, కళ్యాణం నాగేశ్వరరావు, డాక్టర్ భారవి,రఫి, ఎం.పుల్లారావు, పాల్గొన్నారు.

# గుప్పు మంటున్న గుడుంబా

**-కొందరికి కుటీర పరిశ్రమగా మారుతున్న వైనం**

**-మండల కేంద్రంలోని తయారీ గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయం**

**-చిక్కి శల్యమవుతున్న పేద సామాన్య ప్రజలు**

**-చిన్నాభిన్నం అవుతున్న కుటుంబాలు**

**-అనుమానం రాకుండా మైనర్లు, మహిళలు, పశువుల కాపరులతో క్రయవిక్రయాలు**

**-గుడుంబా విక్రయాన్ని వ్యాపారంగా మలుచుకుంటున్న యువత**

**-అమోనియా, యూరియా, బ్యాటరీ పొడి, స్పిరిట్ లాంటి ప్రమాదకరమైన రసాయనాలు వాడకం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :: బూర్గంపహాడ్ మండలంలోని పలు పల్లెల నందు మళ్ళీ గుడుంబా గుప్పుమంటుంది. అక్రమ సంపాదన ధ్యేయంగా కొందరు అక్రమార్కులు వలస గోదావరి, దోమల వాగు, కిన్నెరసాని, ఎదురువాగు, వాగులు పరివాహక ప్రాంతాల్లో గుడుంబా తయారీ చేస్తున్నారు. అమాయక డబ్బు యర చూపి గుడుంబాను తయారు చేస్తున్నారు. తయారు చేయించిన గుడుంబాను ఎవరికి అనుమానం రాకుండా ఆటోల బండ్ల యందు విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నారు. గ్రామాలకు ఆబ్కారీ శాఖ (ఎక్సైజ్ ) అధికారుల తనిఖీకు వెళ్ళకపోవడం వీరికి కలిసి వస్తుందన్న అంవం. ముఖ్యంగా మోతె, బూర్గంపహాడ్ గ్రామాన్ని అడ్డాగా చేసుకుని ఈ దందాకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొనడం గమనార్హం. సులువుగా సంపాదించాలనే అత్యాశతో కొందరు యువత



కూడా గుడుంబా విక్రయాన్ని వ్యాపారంగా మలుచుకుంటూ మహిళలను కూడా భాగస్వాములు చేస్తున్నారు. గుడుంబా తయారీకు ఆ గ్రామాలలోని చెలిమలు, కుంటల యందు దొరికే అపరిశుభ్ర నీటిని కాలకూట విష పదార్ధాలైన యూరియా, క్లోరోఫామ్, అజోల్లా బ్యాటరీలోని యాసిడ్ పౌడర్ వంటివి వాడడం వలన వేలాదిన మంది బాధితులు అనారోగ్యం చేత ఆసుపత్రి పాలవుతున్నారు. గ్రామాల యందు చిన్న వయస్సులోనే గుడుంబాను సేవించి శరీరంలోని ముఖ్య అవయవాలైన కాలేయం, మూత్రపిండాలు వంటిటి వైఫల్యం చెంది ప్రాణాలు పోగొట్టుకుంటూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న వారు కోకొల్లలు. కొందరి అక్రమ వ్యాపార దోరణి మరి కొందరి జీవితాలను చిత్రం చేస్తుంది. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే యువత కూడా పెడదారి పడితే పరిస్థితి ఏంటని కొందరు ప్రజాసామవ్య వాదులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల యందు ప్రశ్నించే వారిపై వీరు భౌతికదాడులకు పాల్పడడం దుర్భాషలాడటం వంటివి చేస్తున్నారని కొందరు వ్యాపోతున్నారు. గుడుంబా విక్రయాలు రోజురోజుకు పెరిగిపోతున్న ఆబ్కారీ శాఖ ఏం చేస్తుందని ప్రజలు పలు ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పత్రికల యంద కథనాలు వచ్చినప్పుడు మాత్రమే అబ్కారీ శాఖ అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తూ ఆ తరువాత వీరిపై కన్నెత్తి కూడా చూడకుండా ఉండబట్టే వీరి వ్యాపారం మూడు పువ్వులు .. ఆరు కాయలు అన్న చందంగా మారుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం చట్టపరంగా గుడుంబాను నిషేధించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ గుడుంబాను విక్రయిస్తూ పలుమార్లు దొరికిన వారిపై పీడీయాక్ట్‌ను ఉపయోగించి కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నా వీరిలో ఎటువంటి చలనం గాని, బెరుకు కానీ కనపడడం లేదు. సామాన్యుడి బతుకు బండిపై గునపంలా గుచ్చుకుంటున్న మహమ్మారి గుడుంబాను ఆబ్కారీ శాఖ అధికారులు నియంత్రణలోకి తేవాలని మండల ప్రజలు, పలు సంఘాలు కోరుతున్నారు.




# సింగరేణి స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హై స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. స్కూల్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ బస్సు సౌకర్యం కల్పించడంలో ఏరియా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం, టీవీఎం ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రాంమూర్తి, సుమన్, ఈశ్వర్‌రావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లారిశెట్టి హరిబాబును పరామర్శించిన మున్నూరుకాపు సంఘం నాయకులు

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మణుగూరు పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబును ఆదివారం మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం నాయకులు కలిసి పరామర్శించారు. వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, సారంగపాణి, బేతంచర్ల వెంకటేశ్వర్లు, సీతారాములు, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాంమోహన్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీను మృతికి సంతాపం

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



అశ్వారావు పేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతి పట్ల ఆదివారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ సంతాపం తెలిపారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో ఎస్సై శ్రీరాముల శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు.

# అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతిపట్ల సంతాపం



*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతిపట్ల మణుగూరు పట్టణంలో మాలమహానాడు, అంబేద్కర్ సేవా సమితి, మాదిగ జేఏసీ, సీపీఎం నాయకులు సంతాపం తెలిపారు. తొలుత అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయా సంఘాలు, పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువ ఎస్సై, అశ్వారావుపేట స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఎస్సై శ్రీరాముల శ్రీనివాసు మరణించడం బాధాకరం అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎస్సై మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సై కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉండి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలు, పార్టీల నాయకులు బి.పార్వతి, రాజ్‌కుమార్, సృజన్, తిరుమలరావు, పొడుతూరి విక్రమ్, బోయిళ్ల రాజు, సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరి నాగేశ్వరరావు, బొల్లం రాజు, వేర్పుల సురేష్, దాసరి వెంకన్న, డాక్టర్ పిన్నయ్య, బూరుగుల వెంకటేశ్వర్లు, మేకల మోహన్‌రావు, శంకర్, రవి, శ్రీను, సురేష్, సతీష్, వాసు, రఘు, అఖిల్, ఉపేందర్, కృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వేధింపుల సర్క్యులర్‌ను రద్దు చేయాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



సింగరేణిలో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్, సూపర్‌వైజర్, కార్మికులపై వేధింపుల సర్క్యులర్‌ను రద్దు చేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మైనింగ్ స్టాఫ్, సూపర్‌వైజర్లు ఇతర కార్మికులకు పసుపు, ఎరుపు రంగుల బ్యాడ్జీలతో జారీ చేసిన వేధింపుల సర్క్యులర్‌ను రద్దు చేయాలన్నారు. ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ విధనాలు అవలంబించాలని, ప్రకృతికి విరుద్ధంగా పని చేస్తున్న కార్మికులను బలి చేసే సర్క్యులర్ జారీ చేయడం సరైన పద్ధతి కాదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కోల్ ఇండియాలో లేని సర్క్యులర్‌ను సింగరేణి అవలంభిస్తుందన్నారు. జేబీసీసీలో చర్చలు జరగకుండా సర్క్యులర్ జారీ చేయడం సరైంది కాదని అన్నారు. ఎక్కడా లేని విధంగా సింగరేణి యాజమాన్యం కార్మికులపై వేధింపులకు పాల్పడుతుందని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# ఆటో యూనియన్ నూతన కమిటీ

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*

మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆదివారం తెలిపారు. నూతన అధ్యక్షులుగా వంక రాములు, ఉపాధ్యక్షులుగా బత్తిని శ్రీనివాసరావు, సెక్రటరీగా రేగళ్ల వెంకటేలను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



మణుగూరు పట్టణంలో ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు, బోయిళ్ల నర్సింహారావు, పొడుతూరి లక్ష్మీనారాయణ, రవికుమార్, రాజలింగం, హుస్సేన్, వెంకటేశ్వర్లు, కొండయ్య, రజిత, దేవి, మేరీ, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

*మణుగూరు, (ప్రభాతవార్త), జులై 7 :*



మణుగూరు పట్టణంలో ఆదివారం విద్యుత్ షాక్‌తో తాపీ మేస్త్రీ వంశీరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని చెరువుముందు సింగారం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ వంశీరెడ్డి మణుగూరు పట్టణంలోని భగత్‌సింగ్ నగర్ ప్రాంతంలో ఇంటిపై నిర్మాణ పనులు చేస్తుండగా పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# చంద్రబాబును కలిసిన పినపాక టిడిపి నాయకులు

*కరకగూడెం,(ప్రభాతవార్త):*

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన సందర్భంగా పినపాక నియోజకవర్గ టిడిపినాయకులు ఆయనను హైదరాబాద్‌లోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాత మాధవిలత,చందా మధు,తధితరులు పాల్గొన్నారు..

# రక్తం కాదు ప్రాణదానం!

**ఎస్ఐ రాజేందర్**

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



కరకగూ డెం పోలీస్‌శాఖ, మదర్ తెరిస్సా చారిటబుల్‌ట్రస్ట్, భట్టుపల్లి యూత్ ఆధ్వర్యంలో భట్టుపల్లి పాఠశాలలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. . ఈ శిబిరంలో సుమారు 40 మంది దాతలు తమ రక్తం దానం చేశారు..కరకగూడెం ఎస్ఐ ఏ రాజేందర్ మాట్లాడుతూ..అవతలి వ్యక్తి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారు.మీ ప్రాణంలో కొంత ధారపోసి వారిని బతికిస్తే?మీరే అపర దేవతలైతే? రక్త దానం అలాంటి దైవత్వాన్నే ప్రసాదిస్తుంది.ఒంట్లో జీవధారగా ప్రవహిస్తూ,మనల్ని నడిపిస్తూనే.. అవసరమైతే ఇతరుల ప్రాణాలనూ నిలబెట్టగల రక్తం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని రక్తం దానం చేయండి తద్వారా దాని కొరత కారణంగా ఎటువంటి ప్రాణం పోదు శరీరంలో ఎటువంటి బలహీనత రాదు.రక్తం కంటే దాతృత్వం లేదన్నారు.

# 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



*ఇల్లెందు టౌన్, జులై 7 ప్రభాతవార్త :*
ఈ నెల 21న ఇల్లెందులో జురుగు తెలంగాణా ప్రగతిశీల అటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందులోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు డి మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో 20 లక్షలకుపైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు అటో, మోటార్ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నార న్నారు. వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాచేయ లేదని ఇప్పటికైనా నేటి కాంగ్రేస్ ప్రభుత్వం సంక్షే మ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్‌డియే నాయకత్వంలోని ప్రభుత్వం మోడీ 2019 మోటారు ఎంవి యాక్ట్, మోటార్‌వోయికిల్ యాక్ట్‌ను తెచ్చిందని ఈ యాక్ట్ వల్ల యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదానికి డ్రైవరే కారనమని 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 10 లోలు జరిమానా విదించడం అనేక దుర్మార్గమైన శిక్షలకు మోడీ ప్రభుత్వం కారణమైందని వెంటనే 2019 ఎంవియాక్ట్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సంస్థాగత కార్యక్రమాలను చర్చించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగం రాష్ట్ర మహాసభలను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యద౯ర్శి కొక్కు సారంగపాణి, పల్లి సుదాకర్, డి సునేశ్వరరావు, నల్లమోతు రామారావు, కృష్ణ, రేసు అంజయ్య, యెన్నం నర్సయ్య పాల్గొన్నారు.

# బొగ్గుబావులను సింగరేణికి అప్పజెప్పాలి : ఐఎఫ్‌టియు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో ఉన్న బొగ్గుబావులను సింగరేణి సంస్థకు అప్పజెప్పాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి డిమాండ్ చేసారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఇల్లెందు ఏరియా కమిటి ఆఫీస్ బేరర్ల సమావేశం ఏరియా అధ్యఓఉడు పాయం వెంకన్న అధ్యక్షతన ఎల్లన్న భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణాలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పజెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సింగరేణి వార్షిక ఆదాయంలో 49 శాతం తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతుందన్నారు. అంబానీ, అదానీలకు బొగ్గగనులను అప్పజెప్పి పవర్ ప్లాంట్లకు టన్నుకు 18వేలు అమ్మాలని తద్వారా కరెంట్ చార్జీలు పెంచే కుట్రలు పన్నుతున్నారని అవేదన వ్యక్తం చేసారు. పూసపల్లి ఓపెన్‌కాస్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సింగరేణిని ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రస్తుతం బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లెందులో బొగ్గులేదని దీంతో ఇన్నాళ్ళు ఆదారపడ్డ వివిధ రంగాల ప్రజలు బతుకు జీవుడా అని వలస పోతున్నారని ఆగ్రమం వ్యక్తం చేసారు. ఈ ప్రాంత బిజేపీ నాయకులు కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి పూసపల్లికి పర్మిషన్‌లు వచ్చేవిధంగా ఒత్తిడి తేవాలని అన్నారు. ఈ సమావేశంలో మల్లెల వెంకటేశ్వర్లు, గురునాథం, కూనూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు




*ఖమ్మం కల్చరల్, జులై 7, ప్రభాతవార్త :*
ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఇందులో టీం చాంపియన్షిప్ పురుషుల విభాగంలో విన్నర్ హైదరాబాద్, రన్నర్స్ రంగారెడ్డి, ఖమ్మం, మహిళలు టీం ఛాంపియన్షిప్ విన్నర్స్ ఖమ్మం, రన్నర్స్ హైదరాబాద్, రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి 150 మంది పాల్గొన్నారు. విజేతలకు బహుమతులును వ్యాపారవేత్తలు రాపర్తిపర్తి రాజా, విజయబాబు, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ స్టేట్ సెక్రెటరీ జోసఫ్, ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, ఛైర్మన్ బుచ్చి దాస్, ఖమ్మం డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ సెక్రెటరీ మనోజ్ కుమార్, క్లాసిక్ జిమ్ ప్రొప్రైటర్ నగిన చౌదరీలు అందజేశారు.

## గ్రామాభివృద్ధికి యూత్ చర్చించుకోవడం మంచి పరిణామం

*దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో యూత్ సభ్యులు కొంతమంది సమావేశం అయి గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు చర్చించుకోవడం మంచి పరిణామమని మండలానికి చెందిన కారం శ్రీరాములు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పెద్దలు ప్రజాప్రతినిధులు నాటి నుండి నేటి వరకూ ఉండనే ఉన్నారు. కాని మండల కేంద్రం దమ్మపేటలో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన చెత్త అక్కడే అనే చందంగా ఉంది దీనిపై మాజీలు తాజా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఉన్న అభివృద్ధికి శూన్యం అని అన్నారు. గ్రామాభివృద్ధి, దేశాభివృద్ధి మనతోనే ముడిపడి ఉందని తెలుసుకొని సహకరిస్తే సంక్షేమమే మనం అవుతామని అన్నారు. ఈ క్రమంలో దమ్మపేట సమస్యలు పలు అంశాలను ప్రస్తావించారు. ఈ నిర్ణయాన్ని సూచనలను నా అభిప్రాయాలను గౌరవిస్తారని దమ్మపేట మండలంలో ఒక వ్యక్తిగా మాత్రమే ఒక మిత్రుడిగా గ్రామ యూత్‌కు తెలియపరుస్తున్నానని పేర్కొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నేతలు

*ఖమ్మం ప్రభాత వార్త :*
ఈరోజు కరీంనగర్ ఎం.పీ. కేంద్ర హోం సహాయక మంత్రి శ్రీబండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా వారి కరీంనగర్ ఆఫీస్ నందు ఖమ్మం 7 డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా 7వ డివిజన్లోని రోడ్లు, డ్రైనేజీలు, సైడ్ వాల్స్ నిర్మాణం, వికలాంగుల, వితంతువుల పెన్షన్ల గురించి నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని పలు అంశాలపై



కులంకుషంగా చర్చించి వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకదాని చిరంజీవి, దిరిశెట్టి ఉపేందర్, దొంగల అరుణ్ శ్రీనివాస్, రాంబాబు తదితరులు ఉన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

*ఇల్లెందు టౌన్, జులై 7 ప్రభాతవార్త :*



పట్టణంలోని రోడ్డు వెడల్పు పనులను మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు ఆదివారం పరిశీలించారు. ఇల్లెందు పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు 6కోట్ల75 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతోటి గోవింద్ సెంటర్ నుండి చెఋవుకట్ట వరకు పాఖారోడ్డు నందు డివైడర్‌తో పాటు సెంట్రెల్ లైటింగ్ ఇల్లెందు పట్టణ ప్రధాన రహదారి ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణం, గోవింద్ సెంటర్ నుండి సత్యనారాయణ పురం వరకు సెట్రల్ లైటింగ్, జెకె బస్‌స్టాప్ నుండి అర్‌అండ్‌ఆర్ కాలనీ వరకు సెంట్రెల్ లైటింగ్, జగదాంబ సెంటర్ నుండి లలిత్‌కళామందిర్ రోడ్డు సెంట్రల్‌లైటింగ్, గవర్నమెంట్ హాస్పటల్ నందు ఇంటర్‌నల్ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన నాటి నుండి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే గోవింద్ సెంటర్ నుండి పాఖాల్ వెళ్ళే దారిలో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను నేడు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మలపాటి వెంకటేశ్వరావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ విషయంలో ఎలాంటి లోటుపాట్ల జరగకుండా చూడాలని అధికార్లకు సూచించారు. రోడ్డు వేసే క్రమంలో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొప్పు నాగేశ్వరావు, అంకెపాక నవీన్‌కుమార్, అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## యంఆర్‌పియస్ ఆవిర్భావదినోత్సవం



*గుండాల, జులై 7 ప్రభాతవార్త :*
మండల కేంద్రంలో ఆదివారం యంఆర్‌పియస్ ఆవిర్భావ దినోత్సవం ఘణంగా నిర్వహించారు. యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర నాగేశ్ జెండాను ఎగరవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యంఆర్‌పియస్ ఆవిర్భవించి నేటికి 30 సంవత్సరాలు అయిందని అన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి సంఘం ముందుకు పోయే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంద్రు నారాయణ, సత్యం, లక్ష్మి, లాలయ్య, రేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఎస్ఐ శ్రీనివాస్ మృతి

## పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన దళిత సంఘాలు-సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**

అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ జూన్ 30న స్థానిక స్టేషన్‌లో కుల వివక్ష, వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసుకొని హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన చివరిగా మాట్లాడిన మాటల్లో పోలీస్ స్టేషన్‌లో సిఐ జితేందర్‌రెడ్డితో పాటు నలుగురు కానిస్టేబుల్స్ సన్యాసి నాయుడు, శుభాని, శేఖర్, శివ నాగరాజులతో పాటు మరికొంతమంది వేధింపులే కారణమని వాగ్మూలం ఇవ్వడం జరిగింది. శ్రీనివాస్‌కు భార్య కృష్ణవేణితో పాటు పాప, బాబు ఉన్నారు. అంతే కాకుండా ఎస్ఐ





సంఘాలు:

ఎస్ఐ శ్రీరాములు శ్రీను మృతికి కారకులైన సిఐ జితేందర్ రెడ్డితో పాటు ఇతరులను కఠినంగా శిక్షించాలని కోరుతూ దళితసంఘాల

స్థానిక

ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని మరణించడంపై మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ





శ్రీనివాస్ మేనత్త రాజమ్మ తన మేనల్లుడి మరణవార్త విని గుండెపోటుతో మరణించారు. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జారె: ఎస్ఐ శ్రీనివాస్ మరణవార్త తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక ్తం చేస్తూ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన దళిత ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. వీరి ధర్నాకు బిజెపి, బిఆర్ఎస్, ఎంఆర్‌పిఎస్, ఆదివాసీ, సిపిఐ, సిపిఐఎంఎల్, ఆర్యవైశ్య, బిసి సంఘాలు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. దోషులను కఠినంగా శిక్షించి ఎస్ఐ సతీమణికి ప్రభుత్వ ఉదో ్యగం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇంచార్జి సిఐ కరుణాకర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి: మెచ్చా

క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుందని రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగుల్ని సైతం వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. పై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఆపై ఉన్నతస్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా తెలియజేసినా కనీసం విచారణ చేయకుండా ఎస్ఐ మృతికి కారణమయ్యారని అన్నారు. ఎస్ఐ మృతిపై ప్రభుత్వం బాధ్యత వహించి ఆ కుటుంబానికి రూ.1కోటి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

## బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త:**

మండలంలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుర్రాలచెరువు గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనాలను ఎత్తుకొని అమ్మవారికి ఆలయానికి నడుచుకుంటూ మేళ తాళాలు, డప్పువాయిద్యాల మద్ద వెళ్ళారు. జారె బోనాలను ప్రారంభించి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, ఆలయ కమిటి నిర్వాహకులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, జులై 07, ప్రభాతవార్త**

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో ఆత్మహత్యచేసుకున్న పిట్టల లక్ష్మయ్య భౌతికకాయానికి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు అండగా ఉందని, మృతి చెందిన రైతు కుటుంబాలకు రైతు భీమా అందించిందని, కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగుల విషయంలో విఫలమయిందని, ఒక్కరోజులోనే నియోజకవర్గంలో ఒక రైతు, ఒక ఎస్సై ఆత్మహత్య మరణాలు బాధాకరమన్నారు. చనిపోయిన పిట్టలలక్ష్మయ్య కుటుంబానికి 50 లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## రైతులకు జామాయిల్, మామిడి మొక్కల వితరణ



**దమ్మపేట రూరల్ ,జూలై 07 ప్రభాతవార్త :**

స్థానిక మండల పరిదిలోని రాచూరి పల్లి గ్రామంలో ఆదివారం ఆగ్రో మోడల్ ప్లాంటేషన్ కొరకు రైతులకు మామిడి, జీడి మామిడి మొక్కలను డాక్టర్ ఏ.వి. రామాంజనేయులు చేత అందించారు. సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విశ్వవిద్యాలయంలో అటవీ వ్యవసాయ శాస్త్ర విభాగానికి ప్రధాన శాస్త్రవేత్తగా ఉన్న డాక్టర్ ఏ.వి. రామాంజనేయులు పూర్తి సహకరాంతో రైతులకు ఈ మొక్కలను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా రైతులకు సూచనలు చేస్తూ జామాయిల్ మొక్కలను జంట వరుసల పద్దతితో వేసి అంతర పంటలుగా మొక్కజొన్న, పెసర.మినుములు, బొబ్బర, వేరుశనగ వంటి అంతర పంటలను వేసి రైతులు అధిక లాభాలను పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంధి ఎపివో సుంకర రంగారావు, మండల కో ఆర్డినేటర్ లు శంకర్,రమేష్,ముత్యాలరావు రైతులు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ పోరాట ఫలితమే కొత్త రేషన్‌కార్డు



**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేసిన పోరాట పలితమే ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులకు శ్రీకారం చుటి ్టందని సిపిఐఎంఎల్ నాయకులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి రేషన్‌కార్డు లేని ప్రతీ ఒక్కరికి తప్పకుండా ఆన్‌లైన్ చేయించుకోవాలని ప్రభుత్వం ప్రకటించిందని కావున ప్రజలందరూ రేషన్ కార్డులో పేరులేని వారు కొత్తగా పిల్లల పేరు , పెళ్ళి అయిన వారు తమ పేరు నమోదు చేయుటకు నేటినుండి మీసేవలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడానిక ప్రారంభమైందని అన్నారు. రేషన్ కార్డులో ఒకపేరు ఆధార్ కార్డులో ఒకపేరు ఉన్నవారు కూడా సరిచేసుకోవచ్చునని కావున రేషన్‌కార్డులకు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పందూరి వీరబాబు, ముత్యాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకను జయప్రదం చేయండి

**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో నేడు జరిగే అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ కోరారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఉదయం 11గంటలకు ఈ కార్యక్రమం జరుగుందని కావున మండలంలోని కాంగ్రెస్ నాయకులు, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

# 18 సంవత్సరాల్లో రూ.నాలుగు కోట్లకు పైగా వ్యయంతో సేవా కార్యక్రమాలు

### ఘనంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం

*వైరా,జులై07,ప్రభాతవార్త:*

సామాజిక సేవే ధ్యేయంగా వైరా లయన్స్‌క్లబ్ పనిచేస్తూ సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా 19వ ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో వైరా లయన్స్‌క్లబ్ 18సంవత్సరాల్లో దాదాపు నాలుగు కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు. 18 సంవత్సరాల్లో విద్యార్థులకు





అభాగ్యులకు నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. పేదలకు లబ్ది చేకూరేలా నిర్వహించే సేవా కార్యక్రమాల వలన నిజమైన సంతృప్తి లభిస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛభారత్ దేశానికి రెండు కళ్ళు అని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి విరివిగా వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి సభ్యుడు పాల్గొఆలని తెలిపారు. 19వ లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావును, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ ఇమీడియట్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు అంతర్జాతీయ స్థాయిలోనే వైరా లయన్స్‌క్లబ్ గుర్తింపు సాధించిందని తెలిపారు. క్లబ్ సభ్యులు ప్రమాణస్వీకారాన్ని గంధ్ర సోమిరెడ్డి నిర్వహించారు. నూతన అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యులు సహకారంతో బోర్డు డైరెక్టర్లు సూచనలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మూడు సేవా కార్యక్రమాలను క్లబ్ చేపట్టిందని, నిరుపేద మహిళలైనా కుదురుపాక సైదమ్మ, విజయలకు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత సహకారంతో రెండు కుట్టుమిషన్‌లు అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ సహాయ సహకారంతో వీల్‌చైర్‌ను మౌలానా అనే దివ్యాంగునికి అందించారు. అనంతరం ఎంబిబిఎస్ సీటు సాధించిన వుండ్రు ఆజయ్, అప్పారావులను ఘనంగా సన్మానించారు. క్లబ్‌లో ఉన్న సభ్యులందరిని సన్మానించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్‌పర్సన్‌గా లగడపాటిప్రభాకర్‌రావు, కోచైర్‌పర్సన్‌గా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శానయమ్‌బాబు, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి పూర్ణచంద్రరావు, జోన్‌చైర్మన్‌లు పెనుగొండ ఉపేందరర్‌రావు, వుండ్రు వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, పిఆర్‌వో ఏపూరి రాజారావు, అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, రాయపూడి వెంకటేష్, గద్దె నీరజ, అనుమాయమ్మ, చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పులి కృష్ణార్జున్‌రావు, చెరుకూరు శ్రీనివాసరావు, మరికంటి శివ, మరికంటి డేడికుమారి, వై.బుచ్చిరామారావు, మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, పాయలనాగేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, కొమిరిశెట్టి శ్రీధర్, నల్లమోతు లక్ష్మినారాయణ, మిట్టపల్లి రాఘవరావు, ఏపూరి సాయి, నేహ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సొసైటీలో రైతులకు అందుబాటులో ఎరువులు

*కారేపలి, జూలై 7, ప్రభాతవార్త :*



ప్రసుత్తం ఖరీప్ సీజన్‌లో సింగరేణి మండలంలోని రైతులకు సహకార సంఘం ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉచినట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. కారేపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.... సొసైటీలో డీఏపీ, 20.20.0.13, యూరియా అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో సొసైటీఇకి రావాలని కోరారు. ఫాయింట్ ఆఫ్ సెల్ (పీవోఎస్) మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు సాగిస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ ప్రక్రియ నడుస్తుందని సంఘంలోని 3750 రైతులకు సంబంధించి రూ. 19కోట్లకు జాబితాను తయారుచేసి ప్రభుత్వంకు పంపినట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా రుణాలు రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందని, రుణ మాఫీకి రెన్యూవల్‌కు సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమణను పరిష్కరించాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



*కారేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :*

పొలానికి వెళ్ళే రహదారిని అక్రమంగా ఆక్రమించుకోవడమే గాక, తనపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని నునావత్ చిన్న అనే మహిళ ఆదివారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... సింగరేణి మండలం రూప్లాతండా గ్రామానికి చెందిన చిన్నా అనే మహిళకు సర్వే నెంబర్ 10/ఆ/1/1/110/ఆ/1/1/2లో 2ఎకరాల భూమి కలదు. ఈ భూమిలోకి వెళ్ళుటకు గుగులోతు వెంకటేష్ తండ్రి శంకర్ భూమి నుండి వెళ్ళవలసి ఉన్నది. అయితే అతను రోడ్డు వరకు గల భూమిని ఆక్రమించుకొన్నాడు. గత 50సంవత్సరాల నుండి మాతో పాటు ఆ ప్రాంతంలో సేద్యం చేస్తున్న రైతులే కాక రహదారి గుండా ట్రాక్టర్లు సైతం వెళ్ళేనని అన్నారు. ఆదివారం ఉదయం సుమారు 8గంటల ప్రాంతంలో గుగులోత్ శంకర్ మాకు సమాచారం ఇవ్వకుండా మా భూమికి వెళ్ళే దారిని ముళ్ళకంచతో పూర్తిగా మూసి వేశాడన్నారు. దారి విషయంలో మా ఊరి ప్రజలతో మాట్లాడి పూర్తిగా విచారించి మాకు న్యాయం చేయండని కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు.

## ఎస్సై మృతికి కారకులను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి....

*కారేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :*

అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతికి కారణమైన సీఐ జితేందర్‌రెడ్డి, 4గురు కానిస్టేబుళ్ళను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని మండల కాంగ్రెస్ దళిత నాయకురాలు పప్పుల నిర్మల డిమాండ్ చేశారు. దళితులకు జరుగుతున్న అన్యాయాలపై తాను తీవ్ర మనస్తాపం చెందుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎస్సై మృతి పట్ల స్పందించి మరి ఏ ఇతర ఎస్సీ కులానికి చెందిన ఉద్యోగస్తులు ఇలా వేధింపులకు గురికాకుండా చూసే విధంగా నిరసనలు తెలియజేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.

## ఎమ్మెల్యే పాయం పర్యటన ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశం

*పినపాక, జులై 07, ప్రభాతవార్త*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోదావరి ముంపు ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. గోదావరి ముంపు ప్రాంతమైన సింగిరెడిడనపల్లి గ్రామ పంచాయతీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామాల్లో స్థానిక సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కల్వర్టును పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానికులకు ఎటువంటి ఇబ్బందుల కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, తోలెం అర్జున్, శంకర్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



*కారేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలం పోలంపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ ధారావత్ భద్రూ నాయక్ మనవడు షణ్ముఖ్ నాయక్ అన్నప్రాసన్న వేడుకలు మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అద్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీనునాయక్, ఎస్‌కె యాకూబ్‌అలీ, దేగల ఉపేందర్, జర్పుల ధోనీనాయక్, దూడ అర్జున్‌రావు, గుగులోత్ మంగ్యనాయక్, బాబురావు, రాజేందర్, కిషోర్, సురేందర్, పొడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10వేల నోట్ పుస్తకాలు అందించిన "మధుబాబు"



***సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త:***

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన), తనయుడు ,

వ్యాపారవేత్త, మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి ఉధార స్వభావంతో గ్రామంలో తన సొంత నిధులతో ప్రజలకు అవసరమైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా తన తండ్రి దాసరి చిట్టి నాయన జన్మదినం



సందర్భంగా ఆదివారం గ్రామంలో కేక్ కట్ చేసి గ్రామస్తులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థినీ, విద్యార్థులకు తన తాత స్వర్గీయ దాసరి వీరా రెడ్డి జ్ఞాపకార్థం పేరుతో ముద్రించిన రూల్స్ మరియు వైస్ నోట్ పుస్తకాలను ఒకొక్క విద్యార్థికి ఏడు పుస్తకాల చొప్పున జన్మదిన సందదర్భంగా అందజేయడం జరిగింది. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదనే నాణుడితో మధు మోహన్‌రెడ్డి తన దాతృత్వంతో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు 10వేల నోట్ పుస్తకాలను తన తండ్రి జన్మదిన సందర్భంగా ఆదివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తన స్వగ్రామైన గండుగులపల్లి వెళ్లి మధు మోహన్‌రెడ్డి దాదాపు 3 వేల నోట్ పుస్తకాలు అందజేయడం జరిగింది. మధు మోహన్‌రెడ్డి గంగారం గ్రామంతో పాటు పరిసర గ్రామంలో మరియు అశ్వారావుపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో సైత పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మధు మోహన్‌రెడ్డిని ఈసందర్భంగా జారె ఆదినారాయణ అభినందిస్తూ ప్రశంసించారు. ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గంలోని తన స్వగ్రామైన గంగారం మరియు పరిసర గ్రామాలైన రామానగరం, చిన్నపాకలగూడెం, పెద్దపాకలగూడెం, రామగోవిందాపురం, ప్రకాష్ నగర్, పాత అర్జునవాడ కాలనీ తదితర గ్రామాల్లో ని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ చేతుల మీదుగా దాసరి వంశంతో ముంద్రించిన నోట్ పుస్తకాలను మధు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు రమేష్, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంది టియుడబ్ల్యూజే

## చెర్రీస్ రెస్టారెంట్‌లో జరిగిన

## తొలి సమావేశంలో సంఘ నేతలు



***సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త:***

అర్ధ శతాబ్దంపైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే ఏకైక యూనియన్ అని ఆ సంఘం అనుబంధ రాష్ట్ర నాయకుడు, సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు అన్నారు. పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్‌లో టియుడ బ్ల్యూజే (ఐజేయు) అనుబంధ సత్తుపల్లి ప్రె స్ క్లబ్ మొదటి సమావేశం నిమ్మగడ్డ శ్రీకాంత్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, ఆ పార్టీ మండల కార్యదర్శి తడికమళ్ల యోబులు నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, త్రిమూర్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో జర్నలిస్టుల పక్షాన తమ పార్టీ పోరాటాలకు ఎప్పుడూ సిద్దమేనని , ఇ ళ్ల స్థలాల సాధనకు కూడా తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని, సమాజంలో గౌవర,మర్యాధలతో జీవిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని, వారి హక్కుల సాధన కోసం తాము వారికి అండ, దండగా ఉంటామని దండు ఆదినారాయణ యోబులు అన్నారు. రానున్న కాలంలో జరిగే ప్రతి కార్యక్రమం జర్నలిస్టుల జర్నలిస్టుల సమస్యల సాధన కోసం ఉంటుందని, తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను ప్రతి ఒక్కరు కాలర్ ఎ గరేసుకునేలా పనులు చేస్తామని తాము మాటలు చెప్పమని, చేసి చూపిస్తామని రానున్న రోజుల్లో మేము చేసే కార్యమ్రాలే తామేంటో నిరూపిస్తాయని అధ్యక్ష, కార్యదర్శులు బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు అన్నారు. జర్నలిస్టులు న్యాయ బద్దంగా వ్యవహరించాలని, కళం కార్మికులు పదునైన వార్తలన సందిస్తేనే గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.

పత్రికల్లో చిన్నా, పెద్ద అనే తేడాలు ఉండవని, సమస్యలను గుర్తించి వార్త ప్రచురిస్తే పరిష్కారం అదే వస్తుందని అన్నారు. కొందరు సీనియర్‌లు అవహేలనగా మాట్లాడుతన్నారని, వారి మాటలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. పత్రికా రంగంలో ఆటు పోట్లు ఉంటా యని, విమర్శించే వారిని పట్టించు కోకుండా తమ పని తాము చేసుకోవాలని, వార్తలు రాసేటప్పుడు సహనం, ఓపిక, నిజాన్ని నిర్భ యంగా రాయగలిగే ధైర్యం ఉండాలని, అలా ఉన్నప్పుడే జర్నలిస్టులకు గౌరవ మర్యాధలు పెరుగుతాయన్నారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తా మని , జర్నలిస్టుల ఎదుగుదలకు తమ పూర్తి సహయ సహకారాలు ఉంటాయని బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు హామీ ఇచ్చారు. పాత్రికేయుల సమస్యల సాధన కోసం గల్లీ నుండి ఢిల్లీ దాక కొట్లాడి పరిష్కరించే శక్తి సామర్ధ్యాలు టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్‌కే ఉన్నాయని ఇండియన్ జర్నలిస్టు రాష్ట్ర నాయకుడు ఎ స్కె. ఖాదర్ బాబా అన్నారు. యూనియన్‌కు అనుబంధంగా ప్రెస్ క్లబ్‌లు లేవని కొందరు మాట్లాడుతున్నారని, అవగాహనలేని వారి మాటలను పట్టించుకోవ ద్దని, గత ప్రభుత్వానిక అనుబంధంగా ఉన్న టిజెఎఫ్ యూనియన్, ఐజేయు యూనియన్‌లకు మధ్య ప్రెస్ క్లబ్ హోరాహోరీగా జరిగిన వాటిల్లో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లు కొన్ని చోట్ల ఘన విజయాలు సాధించాయని ఆయన గుర్తు చేశారు. అవగాహన లేని వారి మాటలు పట్టించుకొని మనసును పాడు చేసుకోద్దని, కొందరు ప్రెస్‌క్లబ్‌ను లేకుండా చేస్తామంటు న్నారని, అహంకార పూరిత మాటలు మాట్లాడే ముందు ఓసారి ఆలోచించుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలాలు సాధించే బాధ్యత తాను తీసుకుంటానని ఖాదర్‌బాబా మాటిచ్చారు. ఈ కార్యమ్రంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జెమినీ సతీష్, గురవయ్య, కోశాధికారి కందులు గురవయ్య, సహాయ కార్యదర్శి ఐ. శ్రీనివాసరావు, కోశాధికారి కందుల గురవయ్య, ఉపాధ్యక్షులు బత్ర శ్రీనివాసరావు, జర్నలిస్టులు నిమ్మగడ్డ శ్రీకాంత్, టి. న్యూస్ రామకృష్ణ , తడికమళ్ల అప్పారావు, రాంప్రసాద్, కోట అశోక్‌రాజా, రమణ, ప్రభాకర్, జంగం కిరణ్, కృష్ణ , రాంబాబు, గణేష్, పాషా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నేడు తల్లాడలో ఉచిత వైద్యశిబిరం

***తల్లాడ, జులై 7 ప్రభాతవార్త***



తల్లాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు రాయల రాము తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమాయి సూచనలతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో యశోద ఆసుపత్రి, మ్యాక్స్, ఐ కేర్, అంకుర వంటి ప్రముఖ ఆసుప్రతుల్లో పనిచేస్తున్న నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షలు చేస్తార ని, ఆ అవకాశాన్ని మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 8 గంటలకు శిబిరాన్ని ఎమ్మెల్యే రాగమాయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమతమ గ్రామాల్లోని ప్రజలను శిబిరానికి హాజరయ్యే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



***పెనుబల్లి, జులై 07, ప్రభాతవార్త***

మండల పరిధిలోని అడవిమల్లేల ప్రాథమికోన్నత పాఠశాల నందు గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు మధుని, ఉపాధ్యాయినీ సునీతను ఆదివారం గ్రామస్థులు, విద్యార్దినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, గ్రామ పంచాయితీ మాజీ పాలకవర్గ సభ్యులు తేళ్ళ ఆనందరావు, జొన్నలగడ్డ రామకృష్ణ, గ్రామ పెద్దలు తాళ్ళూరి శేఖర్‌రావు, కొల్లి ప్రసాద్, కొల్లి రాజా, గుంట్రు ప్రసాద్, గ్రామపంచాయితీ కార్యదర్శి నరసింహారావు, విద్యార్థినీ విద్యార్దుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 13,14 తేదీల్లో మధిరలో విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులు

***సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త:***

ఈనెల 13,14వ తేదీల్లో మధిర పట్టణంలో ప్రగతి శీల యువజన సంఘం పీవైఎల్ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించ తలపెటినట్లు ఈ శిక్షణా తరగతులకు యువత పెద్ద ఎత్తున తరలి రావాలని పీవెఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం, రుద్రాక్షిపల్లిలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంల ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా యువ సంపద కలిగిన దేశం భారత దేశం అని ఆయన అన్నారు. కానీ యువ శక్తిని పాలకులు సధ్వినియోగం చేసుకోవడం లేదని, మద్యం, డ్రగ్స్, గంజాయి తదితర మత్తుల్లో ఉండేలా యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సమాజంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణా తరగతులకు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జాల్లాల నుండి 150 మంది ప్రతినిధులతో ఈ విద్యా , వైజ్ఞానిక తరగతులు పై తేదీల్లో రెండు రోజుల పాటు మధిరలో నిర్వహించ తలపెట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ కల్లూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దుంపా కామేష్, సంఘం అరుణ్ కుమార్, ఆ సంఘం నాయకులు యాదగిరి భరత్ సాయి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా ఖమ్మం వచ్చిన రామ సహాయం రఘురాంరెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వరినాట్లు



పినపాక, జూలై 07, ప్రభాతవార్త మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వరి నాట్లు వేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి లక్ష్మణ్‌రావు ఇ.బయ్యారం గ్రామంలో వరినాట్లను పరిశీలించారు. వరినాట్లు వేసుకోవడంలో మెలకువలు గురించి రైతులకు వివరించారు. సేంద్రీయ ఎరువులు వాడడం వలన రైతులకు వచ్చే లాభాలు వివరించారు. నారుమడి దశనుంచే తగిన జాగ్రత్తలు పాటించి నీరు పెట్టడానికి, నీటినిక బయటికి పంపడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## వరిపైరుపై గడ్డిమందు స్ప్రే-రైతుకు రూ.50వేల నష్టం



పినపాక, జూలై 07, ప్రభాతవార్త మండల పరిధిలోని ఉప్పాక గ్రామానికి చెందిన గోసంగి రవీందర్ కౌలు రైతు సాగు చేసుకుంటున్నాడు. అతనికి చెందిన వరిపైరుపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు కొట్టడంతో మూడు ఎకరాల్లో వరి పైరు నష్టపోయాడు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం తన కౌలు చేసుకుంటున్న ఐదు ఎకరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు మూడు ఎకరాల్లో గడ్డి మందు స్ప్రే చేశారు. దీంతో పంట పూర్తిగా ఎండిపోయి రూ.50 వేల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. ఈ ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు.

## మాజీ సైనికుడు మధుసూదన్‌కు రెండు డాక్టరేట్ పురస్కారాలు

నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త:



భారతదేశం ఆర్మీ రంగంలో విశిష్ట సేవలు అందించిన చెన్నారం గ్రామంకు చెందిన మాజీ సైనికుడు గుండా మధుసూదన్‌కు రెండు డాక్టరేట్ పురస్కారాలు లభించాయి. భారతదేశం ఆర్మీ రంగంలో దాదాపు 20ఏళ్ళు అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితులలో దేశ భద్రతే ప్రధానంగా భావించి, ఒక ప్రక్క విద్యుక్త ధర్మంగా విధులను నిర్వహిస్తూనే ఆర్మీలో ఉన్నత చదువులు మధుసూదన్ అభ్యసించాడు. ఆఫీసర్ కేడర్‌గా ప్రమోషన్ పొందాడు. అలాగే. 100 అడుగుల ఇండియా ప్లాజా నిర్మించడంలో భాగస్వామ్యుడైనాడు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి గుండా మధుసూదన్ మాట్లాడుతూ భారతదేశం లో పుట్టిన ప్రతి ఒక్కరు భారతమాత సేవలో పాల్గొని తల్లి భరతమాత రుణం తీర్చుకోవాలని ఆయన చెప్పారు. భారతదేశం కోసం మాజీ ఆర్మీ ఉద్యోగి గుండా మధుసూదన్ చేసిన సేవల పట్ల చెన్నారం గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## గూప్ -I ప్రిలిమ్స్ మెయిన్స్ తండ్రి, కొడుకులు అర్హత సాధించారు

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -1 ప్రిలిమ్స్ మెయిన్స్ పరీక్షలలో తండ్రి, కొడుకులు



అర్హత సాధించారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం ముచ్చర్ల,జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్‌గా దాసరి రవికిరణ్ (53) వనిచేస్తున్నారు. ఆయన కుమారుడు మైకేల్ ఇమ్మానియేల్ (25) ఇద్దరు గ్రూప్ -1 ప్రిలిమ్స్ మెయిన్స్‌కు ఒకేసారి అర్హత సాధించారు.గత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలలో కూడా ఇద్దరు అర్హత సాధించడం విశేషం.దాసరి రవికిరణ్ ప్రభుత్వ ఉద్యోగి కాగా తన కుమారుడు మైఖేల్ ఇమ్మానియేల్ దూర విద్య ద్వారా డిగ్రీ చేశారు.గ్రూప్ - 1 పరీక్షలకు సిద్ధమవుతున్న కుమారునికి సహకారం అందిస్తూ, సలహాలు, సందేహాలు తీరుస్తూ తండ్రి కూడా గ్రూప్ 1 చదివి పరీక్ష రాశారు.ఇద్దరు ఒకేసారి పరీక్ష రాసి పట్టువదలని విక్రమార్కుని వల్లే తండ్రి కొడుకులు గ్రూప్ -1 అర్హత సాధించారు.రిజర్వేషన్ కోటలో 5సంవత్సరాలు, ఇన్ సర్వీస్ కోటాలో 5సంవత్సరాలు మినహాయింపు ఉండడంతో 53ఏళ్ళ వయస్సులోనూ రవికిరణ్ గ్రూప్ 1 ప్రిలిమ్స్ మెయిన్స్‌కు అర్హుడై యువతకు మార్గదర్శకులుగా నిలిచారు.వీరిద్దరూ అర్హత సాధించడం పట్ల పలువురు ఉద్యోగ సంఘ నా యకులు ఆదివారం అభినంధనలు తెలిపారు.

## మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని విజయవంతం చేయండి....

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త: కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10గంటలకు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు.ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా,యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎంపీ రఘురాంరెడ్డిని సత్కరించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా ఖమ్మం వచ్చిన రామ సహాయం రఘురాంరెడ్డిని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్యతదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం - ఎంపి రఘురామరెడ్డి వెల్లడి





నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామరెడ్డి వెల్లడించారు. ఆదివారం అనాసాగరం గ్రామం నందు ఆగ్రామ కాంగ్రెస్ నాయకుడు కర్రి నర్సయ్య స్వగృహం నందు జరిగిన ఉప్పలమ్మతల్లి ఫంక్షన్‌లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అనాసాగరం గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎంపి రామసహాయం రఘురామరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం అధ్యక్షుడు ఎస్‌కే.ఇమామ్‌ఖాదర్ ఎంపి రామసహాయం రఘురామరెడ్డికి వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెర్వు అరుణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్‌రెడ్డి, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, వజ్జ శ్రీనివాసరావు, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, చిలకల సీతారావమ్మ, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ముక్కాల రామకృష్ణ, కట్టెకోల నాగార్జున, తాటికొండ కృష్ణయ్య, ఎస్‌కే.మధార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గదర్శకం



నేలకొండపల్లి, జూలై 7 ప్రభాతవార్త: సమాజంలో పేరుకు పోయిన సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ చేపట్టిన వివిధ ఉద్యమాలు మార్గదర్శకం అయ్యాయని ఎమ్మెస్పీ జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడికత్తుల ఈదయ్య వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ 59వ జన్మదినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ వారు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం, జరిగిన సభలో ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పగిడికత్తుల వినయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండెపోగు శ్రీకాంత్, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్ నాయకులు మాదాసు వెంకన్న, పగిడికత్తుల సాలయ్య, పులిపాటి ప్రకాష్, రాంబాబు, కొండ తిరుమలి, సైదులు, చామలేటి శ్రీను, పగిడికత్తుల లక్ష్మయ్య, కిరణ్, తోళ్ళ రాము, దారెల్లి అక్షయ్, వినయ్, సరేందర్, మహేష్ , వికాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హవ్వా ... ఇదేంటీ ...!

-భద్రాద్రి మళ్ళీ మూడు ముక్కలా ?
-బిల్లుకు గవర్నర్ ఆమోదంపై ఉలిక్కిపాటు
-భద్రాద్రిలో నిరసన సెగలు మొదలు
-పుణ్యక్షేత్రం భవితవ్యం ఏమిటి ?



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీని మూడు ముక్కలుగా చేస్తూ వెలువడ్డ నిర్ణయంపై ఏజెన్సీ ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు లోనయ్యింది. భద్రాచలం గ్రామపంచాయతీని సీతారాంనగర్, శాంతినగర్, భద్రాచలం మూడు గ్రామపంచాయతీలుగా చేస్తూ ప్రభుత్వం పంపిన బిల్లుకు నేటి గవర్నర్ శనివారం ఆమోదం ముద్ర వేయడం గమనార్హం.దీంతో భద్రాచలంలో మళ్ళీ నిరసన సెగలు మొదలయ్యాయి. పుణ్యక్షేత్ర భవితవ్యంపై ఆందోళన అలుముకుంది. ఒక పక్క ఆంధ్రలో కలిసిన భద్రాచలం ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని అడుగులు పడుతున్న నేపథ్యంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలు చేస్తూ వెలువడ్డ నిర్ణయం విస్మయాన్ని గురి చేసింది. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న వివరాలు ....

**-భద్రాద్రి మళ్ళీ మూడు ముక్కలా ?**

భద్రాచలం గ్రామపంచాయతీని భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్‌గా విభజిస్తూ గత కేసిఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 45ను తీసుకువచ్చింది. ఈ సంఘటన 2022 డిశంబర్ 16న జరిగింది. ఈ పంచాయతీలను విభజిస్తూ శాసనమండలిలో ప్రవేశపెట్టగా 2023 ఫిబ్రవరి 11న అసెంబ్లీ ఆమోదించడం కూడా జరిగింది. అయితే ఈ పరిణామాలపై ఆనాడు స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. మూడు పంచాయతీలు వద్దని ఒకే మేజర్ పంచాయతీగా భద్రాచలాన్ని ఉంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు సంబంధించి ఆనాడు గవర్నర్ ఆమోదానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పంపగా అది అప్పుడు పెండింగ్‌లో ఉంది. మూడు పంచాయతీలు వద్దంటూ స్థానికులు కూడా పలుమార్లు నాటి గవర్నర్‌కు వినతిపత్రాలు సమర్పిస్తూ వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో ఈ విషయం కాస్త సద్దుమణిగింది. మళ్ళీ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భద్రాచలంను మూడు పంచాయతీలుగా చేస్తూ పంపిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును గవర్నర్ ఆమోదించినట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో ఏజెన్సీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. భద్రాచలంకు చెందిన రూరల్ ఆంధ్ర పరం కావడం, భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు జిల్లాలోకి వెళ్ళడం, భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గాలు కాస్త మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా మారడం ఈ పరిణామాలన్నింటితో భద్రాచలం పుణ్యక్షేత్రం రూపురేఖలే కోల్పోయింది. కనీసం భద్రాచలంకు చెందిన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే ప్రయత్నం జరుగుతున్న నేపథ్యంలో దీనికి తెలుగు రాష్ట్రాల సీఎంలు ముందడుగు వేస్తున్న క్రమంలో మళ్ళీ భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలుగా చేస్తూ మూడు గ్రామపంచాయతీలుగా మార్చాలన్న అంశం తెరపైకి రావడంతో స్థానికులకు జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, మూడు గ్రామపంచాయతీ వద్దే వద్దని, ఒకే మేజర్ గ్రామపంచాయతీగా ఉంచి భద్రాచలంను టెంపుల్ సిటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఇక్కడి ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మూడు గ్రామపంచాయతీల వ్యవహారం ఒక్కసారిగా ఇప్పుడే ఎందుకు తెరపైకి వచ్చిందనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందా ..? అన్నది తేలాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఆనాడు సారపాకను కూడా రెండు గ్రామపంచాయతీలుగా చేస్తూ జీవో నెంబర్ 45 ప్రభుత్వం విడుదల చేసింది. గవర్నర్ ఆమోదం ఈ రెండు గ్రామాలకు ఉందా ...? అన్నది కూడా తేలాల్సి ఉంది. ఏదేమైనా పుణ్యక్షేత్రం అభివృద్ధిని కాంక్షిస్తున్న స్థానికులకు మూడు పంచాయతీల వ్యవహారం ముచ్చెమటలు పట్టిస్తుంది. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా భద్రాద్రి వాసుల పరిస్థితి ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై సమాలోచనలు చేసి స్థానికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పుణ్యక్షేత్ర ప్రగతికి బాటలు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఏపీ హై కోర్టు న్యాయమూర్తి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి బి.వి.ఎల్.ఎన్.చక్రవర్తి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. భద్రాద్రి చేరుకున్న న్యాయమూర్తికి భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అంకిత్ కుమార్ సంక్వార్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. భద్రాచలం నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈయన ఆదివారం శ్రీస్వామి వారి దర్శించారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఏఎస్పీకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఏఎస్పీ వెంట భద్రాచలం సీఐ వై.సంజీవరావు ఉన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన వీరభద్రచారి

**ఆయుర్వేద వైద్యసేవలకుగాను 20న ఢిల్లీలో అవార్డు ప్రదానం**

ఖమ్మం,జులై 7, ప్రభాతవార్త :



ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఖమ్మంజిల్లాకు చెందిన రామడుగు వీరభద్రచారికి ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే గుర్తింపు పొంది గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఖమ్మంలోని వీడియోస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రచారి పారం ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు దాదాపు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఈ నెల 20న ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ వారిచే న్యూఢిల్లీలోని రఫీ మార్గ్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా రఫీ మార్గ్‌లో వీరభద్రచారికి అవార్డు ప్రధానం చేయనున్నారు. వీరభద్రచారి 1984లో గ్రామ అధికారి పట్వారి జాను, 2000 సంవత్సరంలో రెవిన్యూ గ్రామ పరిపాలన అధికారిగాను, గ్రామ అభివృద్ధి అధికారి గాను,2017లో రిజర్వ్ పంచాయితి అధికారిగాను వివిధ హోదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. అలోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశపారపర్యంగా వైద్య సేవలను కొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకుగాను గతంలో సంగం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్సిటీ అవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే రవీంద్రనాథ్ ఠాగూర్, ఫ్రైడ్ అవార్డు 2024, విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ అవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారికి గౌరవ డాక్టరేట్ అవార్డులను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణబిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల వీరభద్రచారిని పలువురు అభినందిస్తున్నారు.

## ఇరువురు ముఖ్యమంత్రులకు ధన్యవాదాలు

**-హర్షం వ్యక్తం చేసిన విలీన ప్రాంత ప్రజలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఆంధ్రలో విలీనమైన భద్రాచలం సరిహద్దు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు సానుకూలంగా స్పందించిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ధన్య వాదాలు తెలుపు తున్నామని విలీన ప్రాంత ప్రజలకు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ విషయంపై లేఖ రాసి బీజం వేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, సమావేశంలో సమస్య ప్రస్తావన తీసుకు వచ్చినా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా శాసనసభలోను, బహిర్గత సమావేశాల్లోను తన స్వరం వినిపించి ఆ ప్రాంత ప్రజల కలలను నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ అధ్యక్షుడు నక్క వెంకన్నయాదవ్, మాజీ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొంది బాలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రాసాల నర్సయ్యయాదవ్, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అదబాల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్‌గౌడ్, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, గానుగ రమణ, రామ్మోహన్‌రెడ్డి, సాంబశివరావు, సాంబయ్య, మాజీ ఎంపీపీ శాంతమ్మ, మహిళా కార్యదర్శి పందాల సరిత, హసీమ, వసీమ, తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ ఆత్మహత్యాయత్నం

క్రైమ్ ఖమ్మం, జులై 7, ప్రభాత వార్త :



టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆదివారం మోతాదుకు మించి నిద్రమాత్రలు తీసుకున్న విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తం అయ్యారు. ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల సంతకాల ఫోర్జరీ కేసులో ఖమ్మం నగర టూ టౌన్ పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించడంతో బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ సంఘటనలో సంతకాల ఫోర్జరీ అసలును పోలిన నకిలీ ధ్రువీకరణ పత్రాలు రూపొందించినట్లు అఫ్జల్ హసన్‌పై అభియోగం నేపథ్యంలో ఫిర్యాదులు చేశారు.